# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక | తెలుగు

4th ANNIVERSARY

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | గురువారం 17 ఏప్రిల్, 2025 | సంపుటి : 04 / సంచిక : 75/ పేజీలు : 8 / వెల : రూ.5/-





దేశంలోనే అత్యుత్తమ పనితీరు..



సింహాద్రి అప్పన్న స్వామిని దర్శించుకున్న

## ఏపీ మంత్రులు

విశాఖ జిల్లా సింహాద్రి అప్పన్నను ఏపీ రాష్ట్ర మంత్రులు ఆనం నారాయణరెడ్డి, వంగలపూడి అనిత, అనగాని సత్యప్రసాద్, డోలా బాలవీరాంజనేయస్వామి దర్శించుకున్నారు. తొలుత ఆలయ అధికారులు, అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం మంత్రులు స్వామివారి సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. తర్వాత ఈ నెల 30న జరగనున్న చందనోత్సవం ఏర్పాట్లను పరిశీలించారు. మంత్రుల వెంట భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ ఉన్నారు

2

తదుపరి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా

## జస్టిస్ BR.గవాయ్..

సిఫార్సు చేసిన కొలీజియం!

భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా తన వారసుడిగా జస్టిస్ బిఆర్ గవాయి పేరును అధికారికంగా సిఫార్సు చేశారు. ఆయన పేరును కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ ఆమోదం కోసం పంపారు. దీంతో, జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ భారతదేశ 52వ ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించనున్నారు.






రాజ్యసభ స్థానానికి సీఈసీ

## నోటిఫికేషన్..

ఏపీలో రాజ్యసభ స్థానానికి సీఈసీ నోటిఫికేషన్ విడుదల చేసింది. వైసీపీ ప్రభుత్వంలో కీలక నేతగా ఉన్న విజయసాయిరెడ్డి 2028 జూన్ వరకు పదవీకాలం ఉండగానే ఎంపీ పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఏర్పడిన ఖాళీ భర్తీకి సీఈసీ నోటిఫికేషన్ ఇచ్చింది.

**షెడ్యూల్ ఇదే..**

ఈ నెల 22 నుండి 29 వరకు నామినేషన్ల స్వీకరణ
ఈ నెల 30న నామినేషన్ల పరిశీలన
మే 2 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు
మే 9న రాజ్యసభ స్థానానికి ఎన్నిక, ఫలితాలు

కాగా, ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ అధికారానికి దూరం కావడంతో పలువురు కీలక నేతలు తమ పదవులకే కాకుండా.. పార్టీ సభ్యత్వానికి సైతం రాజీనామాలు చేశారు. ఈ క్రమంలోనే ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యుడిగా ఉన్న విజయసాయిరెడ్డి తాను రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. అంతేకాదు.. భవిష్యత్తులో తాను ఏ రాజకీయ పార్టీలో చేరనని స్పష్టం చేశారు. పూర్తిగా వ్యక్తిగత కారణాలతో రాజీనామానే చేస్తున్నానని, భవిష్యత్తులో వ్యవసాయం చేసుకుంటానంటూ ఆయన వెల్లడించారు. 2019 పార్టీ ఎన్నికల్లో గెలుపుతోపాటు ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ ప్రమాణ స్వీకారం చేసే వరకు తెరచాటు యంత్రంగా పనిచేశారు విజయసాయిరెడ్డి. అయితే, ..2వ పేజీలో

# ప్రత్యేక సాయం ఇచ్చేలా...

# చూడండి..!!

కేంద్రం అదనపు సాయం చేసేలా ప్రతిపాదనలు పంపండి..

ఏపీ రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు..

ఏపీ రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు.. వీడియో ప్రదర్శించి 16వ ఆర్థిక సంఘం బృందానికి సీఎం చంద్రబాబు వివరించారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, అందాల్సిన ప్రత్యేక సాయం వంటి అంశాలపై ఫైనాన్స్ కమిషన్ బృందానికి ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలు, స్వర్ణాంధ్ర విజన్ 2047, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, పెట్టుబడులకు ఉన్న అనుకూలతలు, రాష్ట్ర ప్రభుత్వ పాలసీలను వివరించారు.

- ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం ఆశలన్నీ 16వ ఆర్థిక సంఘంపైనే పెట్టుకుంది
- ప్రత్యేకంగా రాష్ట్రాన్ని ఆదుకోవాలని ప్రభుత్వం కోరుతోంది
- ఏపీకి కేంద్ర నిధులు, ప్రత్యేక గ్రాంట్లు రావాలంటే ఆర్థిక సంఘం సిఫార్సులే ముఖ్యం
- కేంద్రం అదనపు సాయం చేయాలని ముఖ్యమంత్రి ఆర్థిక సంఘాన్ని కోరారు
- కేంద్రం తగు విధంగా కేటాయింపులు చేసేలా ప్రతిపాదనలు ఇవ్వాలి
- అనేక అంశాలపై బృందానికి సీఎం ప్రజంటేషన్..
- రాష్ట్రాలకు పంపిణీ చేసే వాటా శాతాన్ని పెంచేలా ఆర్థిక సంఘం సిఫార్సులు చేసే అవకాశం
- ఆర్థిక సంఘం ప్రతినిధులతో సీఎం చంద్రబాబునాయుడు

2లో





**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం ఆశలన్నీ 16వ ఆర్థిక సంఘంపైనే పెట్టుకుంది. ప్రత్యేకంగా రాష్ట్రాన్ని ఆదుకోవాలని ప్రభుత్వం కోరుతోంది. రాష్ట్ర విభజన, అప్పులు, రాజధాని లేకపోవడం, సేవా రంగం దూరం కావడం, ఉపాధి అంతంతమాత్రం కావడం, రెవెన్యూలోటు, తుపానులు, విపత్తులు ఏపీని నష్టపరుస్తున్నాయి. ఈ నేపథ్యంలో పనగారియా నేతృత్వంలోని 16వ ఆర్థిక సంఘం మంగళవారం ఏపీకి వచ్చింది. 2026 జనవరి నుంచి 16వ ఆర్థిక సంఘం సిఫార్సులు అమలులోకి వస్తాయి. ఏపీకి కేంద్ర నిధులు, ప్రత్యేక గ్రాంట్లు రావాలంటే ఆర్థిక సంఘం సిఫార్సులే ముఖ్యం. బుధవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు, మంత్రివర్గ సహచరులు, అధికారులతో ఆర్థిక సంఘం సమావేశమైంది. ఈ సందర్భంగా సచివాలయం మొదటి బ్లాక్ వద్ద ఆర్థిక సంఘం సభ్యులకు ముఖ్యమంత్రి

# అమరావతిపై అనవసరంగా...

# అపోహలు సృష్టిస్తున్నారు

అమరావతిపై ఫుల్ క్లారిటీ ఇచ్చిన మంత్రి

- అమరావతిపై లాంగ్ విజన్‌తో సీఎం చంద్రబాబు నాయుడు ఉన్నారు
- అమరావతిలో పరిశ్రమలు రావాల్సిన అవసరం ఉంది
- అంతర్జాతీయ విమానాశ్రయం అవసరం ఉటుంది
- ఇప్పటికే భూములు ఇచ్చిన వాటి విలువ
- పెరగడం కోసం మరికొంత భూమి అవసరం
- భూసేకరణ అయితే రైతులు నష్టపోతారు..త్వరలో ఒక నిర్ణయం తీసుకుంటాం
- ఒక ఏడాది లోపే ఉద్యోగుల భవనాలు, ట్రంక్ రోడ్లు పూర్తి అవుతాయి...
- మెగా సిటీకి అంతర్జాతీయ విమానాశ్రయం అవసరం
- మాస్టర్ ప్లాన్‌తో మూడేళ్లలో అమరావతి నిర్మణాన్ని పూర్తి చేస్తాం
- చంద్రబాబు రాబోయే వందేళ్ల గురించి ఆలోచిస్తారు..

2లో



రాజధానికి భూములిచ్చిన రైతులు అపోహ పడాల్సిన పనేం లేదని మంత్రి నారాయణ భరోసా ఇచ్చారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రస్తుతం ఉన్న మాస్టర్ ప్లాన్‌తో మూడేళ్లలో అమరావతి నిర్మణాన్ని పూర్తి చేస్తామన్నారు.

**అమరావతి :** అమరావతిపై అనవసరంగా అపోహలు సృష్టిస్తున్నారని.. అమరావతిపై లాంగ్ విజన్‌తో సీఎం చంద్రబాబు నాయుడు ఉన్నారని మంత్రి నారాయణ అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. అమరావతిలో పరిశ్రమలు రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. రైతుల భూముల విలువ పెరగాలంటే పరిశ్రమలు రావాలన్నారు. పరిశ్రమలు రావాలంటే అదనపు భూమి అవసరం ఉంటుందని చెప్పారు. అలాగే అంతర్జాతీయ విమానాశ్రయం అవసరం ఉటుందన్నారు. ఇప్పటికే భూములు ఇచ్చిన వాటి విలువ పెరగడం కోసం మరికొంత భూమి అవసరమని చెప్పుకొచ్చారు. భూసేకరణ అయితే రైతులు నష్టపోతారని.. త్వరలో

ఏపి ఫైబర్‌నెట్‌లో ఉద్యోగులపై

## సర్కార్ కీలక నిర్ణయం

- ఫైబర్ నెట్‌లో దాదాపు 500 మంది ఉద్యోగులను సర్కార్ తొలగించింది
- ఇక ముందు ఎటువంటి పొడిగింపు ఉండబోదని సంస్థ యాజమాన్యం స్పష్టం
- వైసీపీ నేతలు చెప్పిన వారినందరినీ గతంలో అప్పటి యాజమాన్యం ఫైబర్ నెట్‌లో చేర్చుకుంది
- ఏపీ ఫైబర్ నెట్ అంటే అప్పట్లో టీడీపీ హయాంలో సంచలనమే అనే చెప్పుకోవాలి
- అతి తక్కువ ధరకు కేబుల్, నెట్, ఫోన్ సేవలను అందించింది అప్పటి టీడీపీ సర్కార్.
- తక్కువ ధరకే నెట్ రావడంతో ఏపీలో పెద్ద సంఖ్యలో కనెక్షన్లు తీసుకున్నారు ప్రజలు
- అవినీతి, అక్రమాలతో ఏపీ ఫైబర్ నెట్ పాతాళంలోకి నెట్టేసింది గత వైసీపీ ప్రభుత్వం

2

ఏపీ ఫైబర్ నెట్‌కు సంబంధించి సర్కార్ షాకింగ్ నిర్ణయం తీసుకుంది. వైసీపీ నేతలు చెప్పిన వారినందరినీ గతంలో అప్పటి యాజమాన్యం ఫైబర్ నెట్‌లో చేర్చుకుంది.




**అమరావతి :** ఏపీ ఫైబర్ నెట్‌కు సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఫైబర్ నెట్‌లో దాదాపు 500 మంది ఉద్యోగులను సర్కార్ తొలగించింది. సూర్య ఎంటర్‌ప్రైజెస్ ద్వారా నియమించిన వారందరు కూడా ఈ నెలాఖరుకు ఫైబర్ నెట్ నుంచి ఔట్ అవనున్నారు. ఇక ముందు ఎటువంటి పొడిగింపు ఉండబోదని సంస్థ యాజమాన్యం స్పష్టం చేసింది. వైసీపీ నేతలు చెప్పిన వారినందరినీ గతంలో అప్పటి యాజమాన్యం ఫైబర్ నెట్‌లో చేర్చుకుంది. ఈ ఉద్యోగులంతా కూడా ఫైబర్ నెట్ కార్యాలయానికి రాకుండా జీతాలు తీసుకున్న పరిస్థితి. దీనిపై దృష్టిసారించిన కూటమి ప్రభుత్వం దాదాపు 500 మందిని ఫైబర్ నెట్ నుంచి తొలగించింది. కాగా.. ఏపీ ఫైబర్ నెట్

సూర్య



# ప్రత్యేక సాయం ఇచ్చేలా చూడండి..!!

**(మొదటిపేజి తరువాయి)** చంద్రబాబు నాయుడు స్వాగతం పలికారు. ఏపీ రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, పోలవరం – బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు వంటి అంశాలపై ఎగ్జిబిషన్ ఏర్పాటు ఏర్పాటు చేశారు. రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు వివరిస్తూ వీడియో ప్రదర్శించి ఆర్థిక సంఘం బృందానికి చంద్రబాబు వివరించారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, అందాల్సిన ప్రత్యేక సాయం వంటి అంశాలపై ఫైనాన్స్ కమిషన్ బృందానికి ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలు, స్వర్ణాంధ్ర విజన్ 2047, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, పెట్టుబడులకు ఉన్న అనుకూలతలు, రాష్ట్ర ప్రభుత్వ పాలసీలు వివరించారు. అలాగే విభజన అనంతరం రాష్ట్రం ఎదుర్కొన్న ఆర్థిక కష్టాలు, తదనంతర పరిణామాలను సిఎం చంద్రబాబు వివరించారు. గత 5 ఏళ్ల కాలంలో ఆర్థికంగా జరిగిన విధ్వంసం కారణంగా నేడు ఎదుర్కొంటున్న సవాళ్ల నేపథ్యంలో కేంద్రం అదనపు సాయం చేయాలని ముఖ్యమంత్రి ఆర్థిక సంఘాన్ని కోరారు. కేంద్రం తగు విధంగా కేటాయింపులు చేసేలా ప్రతిపాదనలు ఇవ్వాలని 16వ ఆర్థిక సంఘాన్ని చంద్రబాబు కోరారు.

**పనగారియా బృందానికి ఘన స్వాగతం..** కాగా మంగళవారం రాత్రి గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న 16వ ఆర్థిక



సంఘం బృందానికి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఉన్నతాధికారులు ఘనస్వాగతం పలికారు. ఫైనాన్స్ కమిషన్ బృందం రాష్ట్రంలో ఈ నెల 18వ తేదీ వరకు పర్యటించనుంది. విజయవాడ, తిరుపతి నగరాల్లో పర్యటించనుంది. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, అందాల్సిన సాయం వంటి కీలకమైన అంశాలపై చర్చించేందుకు ఫైనాన్స్ కమిషన్ బృందంతో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సచివాలయంలో భేటీ అయ్యారు.

**అనేక అంశాలపై బృందానికి సీఎం ప్రజంటేషన్..** సచివాలయంలో ఆర్థిక సంఘం సభ్యులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, ఇతర అనేక అంశాలపై ప్రజెంటేషన్ ఇచ్చారు. ఆ తర్వాత విజయవాడలో వివిధ పార్టీల ప్రతినిధులతో ఆర్థిక సంఘం సభ్యులు మాట్లాడతారు. సాయంత్రం మూడున్నరకు నోవాటెల్ హోటల్లో ఆర్థిక సంఘం సభ్యులు మీడియా సమావేశం నిర్వహిస్తారు. అనంతరం రాత్రి ఏడు గంటలకు విజయవాడలోని బెర్మ్ పార్కులో ముఖ్యమంత్రి ఇచ్చే డిన్నర్‌కు హాజరవుతారు. రాత్రి పది గంటలకు విజయవాడ ఎయిర్ పోర్టు నుంచి తిరుపతికి బయలుదేరి వెళతారు. గురువారం మధ్యాహ్నం రెండున్నరకు స్థానిక ప్రజాప్రతినిధులతో 16వ ఆర్థిక సంఘం సభ్యులు సమావేశం అవుతారు. అనంతరం వాణిజ్య, వ్యాపారవర్గాలతో తిరుపతిలో సమావేశం నిర్వహిస్తారు. తిరిగి ఈ నెల 18వ తేదీ (శుక్రవారం) తెల్లవారుజామున వెంకటేశ్వర స్వామిని దర్శించుకుంటారు. అనంతరం ఈ బృందం ఢిల్లీకి బయలుదేరి వెళుతుంది. కాగా రాష్ట్రాలకు పంపిణీ చేసే వాటా శాతాన్ని పెంచేలా ఆర్థిక సంఘం సిఫార్సులు చేసే అవకాశం ఉంది.

## రాజ్యసభ స్థానానికి సీఈసీ నోటిఫికేషన్..

**(మొదటిపేజి తరువాయి)** జగన్ అధికారం చేపట్టిన అనంతరం క్రమక్రమంగా విజయసాయిరెడ్డి పాత్ర కనుమరుగవుతూ వచ్చింది. ప్రాధాన్యత లేని పదవులు ఇవ్వడంతో ఆయన అశాంతికి గరయ్యారని, ఇంతలోనే ఎన్నికలు రావడం, వైసీపీ కేవలం 11 సీట్లకు పరిమితం కావడంతో ఆయన ఎంపీ పదవీతోపాటు పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు తెలుస్తోంది. అయితే, సంఖ్యా బలం ఆధారంగా కూటమి ప్రభుత్వానికే ఎంపీ స్థానం దక్కే అవకాశం ఉంది.

## అమరావతిపై అనవసరంగా అపోహలు సృష్టిస్తున్నారు

**(మొదటిపేజి తరువాయి)** ఒక నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఒక ఏడాది లోపే ఉద్యోగుల భవనాలు, ట్రంక్ రోడ్లు పూర్తి అవుతాయని స్పష్టం చేశారు. అమరావతిలో విమానాశ్రయం రావాలని.. దీంతో అన్ని దృష్టిలో పెట్టుకుని సీఎం నిర్ణయంతో ముందుకు వెళ్తున్నామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. భవిష్యత్‌లో అమరావతి, గుంటూరు, తాడేపల్లి, విజయవాడ అన్నీ కలిపి మెగా సిటీగా సీఎం మాస్టర్ ప్లాన్ రూపొందించారని మంత్రి తెలిపారు. మెగా సిటీకి అంతర్జాతీయ విమానాశ్రయం అవసరమని, దాని నిర్మాణానికి ఐదువేల ఎకరాలు కావాలన్నారు. ఈ మేరకు భూమిని పరిశీలించాలని సీఎం ఆదేశించినట్లు తెలిపారు. రాజధాని నిర్మణ పనుల కోసం కావాల్సిన గ్రావెల్ కోసం అమరావతిలోని అనంతవరం గ్రామ కొండలను మంత్రి పరిశీలించారు. రాజధాని అమరావతి కోసం మరోసారి సేకరించే భూమిని భూసేకరణ ద్వారా తీసుకోవాలా లేకపోతే భూ సమీకరణ ద్వారా తీసుకోవాలా అనేది ఇంకా నిర్ణయం కాలేదన్నారు. భూ సేకరణ ద్వారా ఐదువేల ఎకరాలు తీసుకోవచ్చని కానీ సేకరణ ద్వారా భూములు తీసుకుంటే రైతులు నష్టపోతారని స్థానిక ఎమ్మెల్యేలు తన దృష్టికి తీసుకువచ్చారన్నారు. భూసేకరణ ద్వారా భూములు తీసుకుంటే రిజిస్ట్రేషన్ ధర కంటే రెండున్నర రెట్లు మాత్రమే ఎక్కువ వస్తుందని సమీకరణ ద్వారా అయితే రైతులకు ఎంతో ప్రయోజనం ఉంటుందని అన్నారు. అందుకే రైతులు ఆ పద్ధతికి మొగ్గు చూపుతున్నారని తెలిపారు. ఇక భూసమీకరణలో ఐదువేల ఎకరాలు కావాలంటే సుమారు 30 వేల ఎకరాలను తీసుకోవాలని అందులో రోడ్లు, రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల లేఅవుట్లు వేసి డ్రైయిన్‌లు కట్టాల్సి ఉంటుందన్నారు. సీఎం చంద్రబాబు హైదరాబాద్‌లో విమానాశ్రయం నిర్మించినప్పుడు కూడా అంత భూమి ఎందుకని చాలా మంది విమర్శించారని గుర్తు చేశారు. కానీ ఈనాడు శంషాబాద్ విమానాశ్రయం ఉత్తమ విమానాశ్రయంలో ఒకటన్నారు. చంద్రబాబు రాబోయే వందేళ్ల గురించి ఆలోచిస్తారన్నారు. విమానాశ్రయంతో పాటు అంతర్జాతీయ స్థాయిలో క్రీడా నగరాన్ని నిర్మించాలనే ఆలోచన ఉందన్నారు. దీనిని నిర్మిస్తే దేశ విదేశాల నుంచి క్రీడాకారులు, అభిమానులు వస్తారని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. అమరావతిలో నిర్మాణాలకు అవసరమైన గ్రావెల్, కంకర సరఫరా చేయడానికి గనుల శాఖ ఐదు జిల్లాల్లో 851 ఎకరాలను సీఆర్డీయేకు కేటాయించింది. వీటిలో ఏలూరు జిల్లాలో 355, కృష్ణాలో 428, పల్నాడులో 28, గుంటూరు 21, ఎన్టీఆర్ జిల్లాలో 18 ఎకరాలు ఉన్నాయి. రాజధాని గ్రామం అనంతవరంలోని కొండ ప్రాంతాన్ని 2014- 19లోనే సీఆర్డీయేకు ఇచ్చారు. అయితే గ్రౌండ్ లెవల్ కంటే ఆరు నుంచి ఎనిమిది మీటర్ల లోతు వరకు భూమిని తవ్వారన్నారు. ఆ ప్రాంతాన్ని డ్రోన్‌లతో సర్వే చేయించడంతో పాటు అనంతరం అధికారులతో చర్చించి గోతులను పూడ్చుతామన్నారు. ఈ భూమిని ఏదో ఒక అవసరాలకు వినియోగించాలనే ఉద్దేశంతో అనంతవరంకు వచ్చినట్లు మంత్రి తెలిపారు. రాజధానికి భూములిచ్చిన రైతుల అపోహ పడాల్సిన పనేం లేదని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రస్తుతం ఉన్న మాస్టర్ ప్లాన్‌తో మూడేళ్లలో అమరావతి నిర్మణాన్ని పూర్తి చేస్తామన్నారు. అధికారుల కోసం నిర్మించిన ప్రభుత్వ భవనాలను ఏడాది లోపు పూర్తి చేయడంతో పాటు ఏడాదిన్నరలో అమరావతిలో సుమారు 360 కిలో మీటర్ల ట్రంక్ రోడ్లను నిర్మిస్తామన్నారు. రెండున్నరేళ్లలో రైతుల రిటర్నబుల్ ప్లాట్ల లే అవుట్‌లోని రోడ్లు, మూడేళ్లలో ఐకానిక్ టవర్లు నిర్మించడంతో పాటు ఇప్పటి అమరావతి పునర్నిమానానికి అవసరమైన 68 పనులకు సంబంధించి రూ.42,360 కోట్ల విలువైన టెండర్లు పూర్తి చేశామన్నారు. రాజధానిలో రూ.64,912 కోట్లతో మొత్తం 92 పనులు చేపడతామని మంత్రి వివరించారు. గత వైసీపీ ప్రభుత్వం రాజధానిని కట్టనప్పుడు 2014 నుంచి 2019 వరకు ఇచ్చిన టెండర్లను రద్దు చేసినా బాగుండేదన్నారు. వాటికి డబ్బులు చెల్లించకుండా అలాగే ఉంచడంతో న్యాయపరమైన సమస్యలు తలెత్తాయన్నారు. వాటిని ఏడు నుంచి ఎనిమిది కాలంలో పరిష్కరించి కొత్త టెండర్లను పిలిచినట్లు మంత్రి నారాయణ స్పష్టం చేశారు.


### తదుపరి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా

## జస్టిస్ BR.గవాయ్..

**సిఫార్సు చేసిన కొలీజియం!**

**భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా తన వారసుడిగా జస్టిస్ బిఆర్ గవాయి పేరును అధికారికంగా సిఫార్సు చేశారు. ఆయన పేరును కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ ఆమోదం కోసం పంపారు. దీంతో, జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ భారతదేశ 52వ ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించనున్నారు.**

భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా తన వారసుడిగా జస్టిస్ బిఆర్ గవాయి పేరును అధికారికంగా సిఫార్సు చేశారు. ఆయన పేరును కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ ఆమోదం



కోసం పంపారు. దీంతో, జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ భారతదేశ 52వ ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించనున్నారు. సాంప్రదాయకంగా, ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి తన వారసుడి పేరును న్యాయ మంత్రిత్వ శాఖకు సిఫార్సు చేస్తారు. ప్రస్తుత సీజేఐ సంజీవ్ ఖన్నా పదవీకాలం మే 13తో ముగియనుంది. సీనియారిటీ జాబితాలో సీజేఐ ఖన్నా తర్వాత జస్టిస్ గవాయ్ పేరు ఉంది. అందుకే జస్టిస్ ఖన్నా తన పేరును ప్రతిపాదించారు. అయితే, ఆయన పదవీకాలం 7 నెలలు మాత్రమే ఉంటుంది. సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లోని ఆయన ప్రొఫైల్ ప్రకారం, జస్టిస్ గవాయ్ మే 24, 2019న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. ఆయన పదవీ విరమణ తేదీ నవంబర్ 23, 2025. కాగా, సీనియారిటీ జాబితాలో జస్టిస్ గవాయ్ తర్వాత జస్టిస్ సూర్యకాంత్ ఉన్నారు. ఆయనను 53వ ప్రధాన న్యాయమూర్తిగా నియమించే అవకాశం ఉంది. జస్టిస్ గవాయ్ 1960 నవంబర్ 24న మహారాష్ట్రలోని అమరావతిలో జన్మించారు. 1985లో ఆయన తన న్యాయవాద వృత్తిని ప్రారంభించారు. 1987లో బాంబే హైకోర్టులో స్వతంత్ర ప్రాక్టీసు ప్రారంభించారు. అంతకుముందు ఆయన మాజీ అడ్వకేట్ జనరల్, హైకోర్టు న్యాయమూర్తి దివంగత రాజా ఎస్ భోసలేతో కలిసి పనిచేశారు. 1987 నుండి 1990 వరకు బాంబే హైకోర్టులో ప్రాక్టీస్ చేశారు. ఆగస్టు 1992 నుండి జూలై 1993 వరకు బాంబే హైకోర్టు నాగ్‌పూర్ బెంచ్‌లో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులయ్యారు. 2003 నవంబర్ 14న బాంబే హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2005 నవంబర్ 12న, ఆయన బాంబే హైకోర్టు శాశ్వత న్యాయమూర్తి అయ్యారు. జస్టిస్ గవాయ్ దేశంలో రెండవ దళిత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అవుతారు. అంతకుముందు, జస్టిస్ కె.జి. బాలకృష్ణన్ భారత ప్రధాన న్యాయమూర్తి అయ్యారు. జస్టిస్ బాలకృష్ణన్ 2007 సంవత్సరంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అయ్యారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా, జస్టిస్ గవాయ్ అనేక మైలురాయి తీర్పులలో పాల్గొన్నారు. వాటిలో మోదీ ప్రభుత్వం 2016లో తీసుకున్న నోట్ల రద్దు నిర్ణయాన్ని సమర్థించడంతోపాటు ఎన్నికల బాండ్ పథకాన్ని రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించడం జరిగింది.

## మద్యం ప్రియులకు బ్యాడ్‌న్యూస్..

**అక్కడ ఏప్రిల్ 18న మద్యం షాపులు బంద్!**


మద్యం షాపులు మూసి ఉంటే ఎలా ఉంటుంది.. మద్యం ప్రియులకు ఇది పెద్ద సమస్యే. ఒక్క రోజ మద్యం షాపులు మూసివేస్తున్నారంటే చాలు ముందుగానే మద్యం కొనుగోలు



చేస్తుంటారు. అయితే ఢిల్లీ ప్రభుత్వ అధికారిక నోటీసు ప్రకారం.. 2025 ఏప్రిల్ 18న గుడ్ ఫ్రైడే సెలవుదినం కారణంగా దేశ రాజధాని ఢిల్లీలో మద్యం దుకాణాలు మూసి వేయనున్నారు. ఎక్సైజ్ శాఖ ఇటీవల జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం.. ఢిల్లీలోని మద్యం దుకాణాలు గుడ్ ఫ్రైడే , ఏప్రిల్ చివరిలో బుద్ధ పూర్ణిమ, ఈద్-ఉల్-జుహా పండుగలకు మూసి ఉండనున్నాయి. రాష్ట్రంలోని మద్యం లైసెన్స్ హోల్డర్లకు ఢిల్లీ ఎక్సైజ్ రూల్స్, 2010లోని రూల్ 52లోని నిబంధనల ప్రకారం.. డ్రై డేలను ప్రకటిస్తారు. డ్రై డేల సమయంలో లైసెన్స్ షాపులున్నప్పటికీ ప్రముఖ ప్రదేశాలకు మద్యం అమ్మడం లేదా అందించడంపై నిషేధం వర్తిస్తుందని ఆర్డర్ సూచిస్తుంది.

# ఏపీ ఫైబర్‌నెట్‌లో ఉద్యోగులపై సర్కార్ కీలక నిర్ణయం

అంటే అప్పట్లో టీడీపీ హయాంలో సంచలనమే అనే చెప్పుకోవాలి. అతి తక్కువ ధరకు కేబుల్, నెట్, ఫోన్ సేవలను అందించింది అప్పటి టీడీపీ సర్కార్. తక్కువ ధరకే నెట్ రావడంతో ఏపీలో పెద్ద సంఖ్యలో కనెక్షన్లు తీసుకున్నారు ప్రజలు. అయితే టీడీపీ ప్రభుత్వం పోయి వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏపీ ఫైబర్ నెట్‌ను అన్ని విధాలుగా నిర్వీర్యం చేశారని చెప్పుకోవచ్చు. అవినీతి, అక్రమాలతో ఏపీ ఫైబర్ నెట్ పాతాళంలోకి నెట్టేసింది గత వైసీపీ ప్రభుత్వం. ఏపీ ఫైబర్ నెట్ అంతా అప్పులమయంగా మారిపోయింది. అయితే వైసీపీ హయాంలో పెద్దల అండదండలతో అనేక మంది ఫైబర్ నెట్‌లో జాయిన్ అయి తమ ఇష్టారాజ్యంగా అవినీతికి పాల్పడ్డారు. పీకల్లోతు అప్పులో కూరుకుపోవడంతో పాటు కనెక్షన్లు కూడా గణనీయంగా తగ్గిపోయాయి. ఇప్పటికీ కూడా వారే ఇంకా ఉండటంతో పాటు సిబ్బంది కూడా వారే ఉండటంతో విమర్శలు వెల్లువెత్తాయి. వైసీపీ జమానా వారే




ఉండటంతో కూటమి ప్రభుత్వం తీసుకున్న ఏ నిర్ణయాలు కూడా అమలు కాని పరిస్థితి. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి వెళ్లింది. దీంతో ఇందులో జరిగిన అక్రమాలను బయటపెట్టేందుకు విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. గత ప్రభుత్వ హయాంలో దాదాపు రూ.5400 కోట్ల ఆర్థిక లావాదేవీలు జరుగగా.. దాదాపు రూ.500 కోట్లు అక్రమాలు జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధారణ అయ్యింది. మరోవైపు వైసీపీ హయాంలో నియమితులైన ఉద్యోగులు కార్యాలయం మొహమే చూడని పరిస్థితి. అంతే కాకుండా ఉద్యోగానికి రాకున్నప్పటికీ వారికి జీతాలు మాత్రం చెల్లించేవారు. ఈ విషయం కూడా విచారణలో బయటపడింది. ఈ క్రమంలో గత ప్రభుత్వంలో నియమితులైన వారందరినీ పూర్తిగా ఉద్యోగాల నుంచి తొలగించాలని సర్కార్ నిర్ణయించింది. అందులో భాగంగా ఏపీ ఫైబర్ నెట్‌లో దాదాపు 500 మంది ఉద్యోగాలను తొలగించింది సర్కార్.

## దేశంలోనే అత్యుత్తమ పనితీరు..

**తెలంగాణ పోలీసులకు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు**

తెలంగాణ పోలీసులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. రాజీలేని కర్తవ్య నిర్వహణతో పోలీసులు ప్రజల్లో నమ్మకాన్ని పెంచారని, ప్రజా పాలనలో ఈ విజయం పోలీసు శాఖ సమిష్టి కృషి ఫలితమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి విజయాలను తెలంగాణ పోలీసులు సాధించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.




దేశంలోనే అత్యుత్తమ పనితీరు కబరుస్తూ.. తెలంగాణ పోలీసు శాఖ అగ్రస్థానంలో నిలిచినం దుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రశంసించారు. తెలంగాణ పోలీసు శాఖకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. కోటి కంటే ఎక్కువ జనాభా ఉన్న 18 రాష్ట్రాల్లో పోలీసింగ్ విషయంలో తెలంగాణ పోలీసు శాఖ మొదటి స్థానంలో నిలిచినట్లు 'ఇండియా జస్టిస్ రిపోర్ట్-2025 తేల్చింది. ఈ నివేదికను టాటా ట్రస్ట్, సెంటర్ ఫర్ సోషల్ జస్టిస్, కామన్ కాజ్ వంటి ప్రఖ్యాత సంస్థలు రూపొందించాయి. ఇందులో తెలంగాణ పోలీసులకు గొప్ప గుర్తింపు దక్కడం వారి కృషికి దక్కిన గౌరవమని, ఈ ఘనత రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. దేశంలోనే అగ్రస్థానంలో నిలిచినందుకు సీఎం రేవంత్ రెడ్డి యావత్ పోలీసు సిబ్బందికి ట్వీట్ ద్వారా అభినందనలు తెలిపారు. శాంతిభద్రతలు కాపాడడం, నేరాలను నియంత్రించడం, నేరస్థులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసుల నమోదులో పారదర్శకత చూపడం ద్వారా తెలంగాణ పోలీసులు రాష్ట్రంలో శాంతి, న్యాయం నిలబెట్టడంలో విజయవంతమయ్యారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అత్యుత్తమ పనితీరుతో తెలంగాణ పోలీసు శాఖ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచినందుకు ముఖ్యమంత్రి @revanth_anumula గారు యావత్ పోలీసు సిబ్బందికి అభినందనలు తెలిపారు. 'ఇండియా జస్టిస్ రిపోర్ట్-2025' ప్రకారం, కోటి కంటే ఎక్కువ జనాభా ఉన్న 18 రాష్ట్రాలలో పోలీసింగ్ విషయంలో తెలంగాణ పోలీసు శాఖ మొదటి... రాజీలేని కర్తవ్య నిర్వహణతో పోలీసులు ప్రజల్లో నమ్మకాన్ని పెంచారని, ప్రజా పాలనలో ఈ విజయం పోలీసు శాఖ సమిష్టి కృషి ఫలితమని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి విజయాలను తెలంగాణ పోలీసులు సాధించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.

### ప్రజలకు సేవ చేయడం కోసమే

## రాజకీయాల్లోకి వచ్చా..

**విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు,**
**భారతీయ జనతా పార్టీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు**

**తూర్పుగోదావరి /గోకవరం ఏప్రిల్ 16సూర్య న్యూస్:** ప్రజలకు సేవ చేయడం కోసమే రాజకీయాల్లోకి వచ్చానని, సొంత డబ్బులు ఖర్చు పెట్టి ప్రజలకు సేవ చేస్తున్నానని,



విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు అన్నారు. తొలిత ఆయన గోకవరం మండలం అచ్చుతాపురం గ్రామంలోని రామాలయం వద్ద నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయంలో సీతారా ములువారిని దర్శించుకున్నారు. అన్న సమారాధన కార్యక్రమానికి 5,000 వేలు రూపాయలు విరాళం అందజేశారు. అనంతరం కొరుకొండ



మండలం శ్రీరంగ పట్నం గ్రామంలోని గౌరీ సెంటర్ రామాలయం వద్ద బుధవారం నిర్వహించిన భారీ అన్న సమారాధన కార్యక్రమంలో కంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించి, భక్తులకు వడ్డించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ శ్రీరంగపట్నం తన సొంత కుటుంబం లాంటిదన్నారు. ఈ గ్రామంలో ఆలయాల అభివృద్ధికి 15 లక్షలు రూపాయల వరకు విరాళాలు ఇవ్వడం జరిగిందన్నారు. గౌరీ సెంటర్లోని కళ్యాణమండపం పై భాగం రేకుల షెడ్ నిర్మించడానికి సుమారు 4 లక్షల రూపాయలు ఖర్చవుతుందని, ఇందుకు సహకరించాలని ఆలయ కమిటీ సభ్యులు కంబాల శ్రీనివాసరావు కోరారు. స్పందించిన ఆయన మొదటి విడతగా రెండు లక్షల రూపాయలను విరాళంగా ప్రకటించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు, గ్రామస్తులు కంబాల శ్రీనివాసరావుకి కృతజ్ఞతలు తెలిపి, ఘనంగా పూలమాలతో సత్కరించారు. ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, పసల గణేష్, నాగ రమేష్, వీరాంజలి పచ్చారి నరసింహమూర్తి , కరణం కోటేశ్వరరావు, అచ్చుతాపురం శ్రీరంగపట్నం, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు

## కుప్పంలో అగ్నిప్రమాదం..

**మంటల్లో కంటైనర్ దగ్ధం**

మంటలు అంటుకొని కంటైనర్ దగ్ధమైన ఘటన చిత్తూరు జిల్లా కుప్పంలో చోటుచేసుకుంది. తమిళనాడు నుంచి కోల్‌కతాకు పాల ఉత్పత్తుల లోడ్‌తో వెళుతున్న కంటైనర్ ఇంజిన్ నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. డ్రైవర్, సహాయకుడు అప్రమత్తమై ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. ప్రమాదంపై సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఎండల తీవ్రతకు ఇంజిన్‌తో పాటు ఏసీ కంప్రెసర్‌లో విపరీతమైన వేడి ఏర్పడటంతో మంటలు వ్యాప్తి చెందినట్లు అగ్నిమాపక సిబ్బంది ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు

# చక్కరాళ్ల గ్రామ నీటి సమస్య పరిష్కారం

: సర్పంచ్ పూరి శ్రీరాములు





**పత్తికొండ ఏప్రిల్ 16 సూర్య న్యూస్ :** మండలంలో నీటి సమస్య ఎక్కువగా ఉన్న గ్రామాల్లో చక్రాల గ్రామం ఎక్కువగా ఉన్నది కావున పత్తికొండ మండల స్పెషల్ ఆఫీసర్ మరియు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మరియు ఎంపీడీఓ కవిత చక్రాల గ్రామాన్ని విజిట్ చేసి వాటర్ సమస్య ఎక్కువగా ఉన్నందు గాను మండల పరిషత్ ఎంపీపీ నారాయణ దాసు తోమాట్లాడి చక్కరాళ్ల గ్రామపంచాయతీలో తాగునీటి సమస్య తీర్చడానికి మండల పరిషత్ గ్రాంట్ మరియు గ్రామ పంచాయతీ గ్రాంట్ ద్వారా బోర్ పాయింట్ ఫ్లసింగ్ చేసి ఇంకా ఎక్కువగా150 అడుగుల లోతు కు బోరు పాయింట్ దింపి బోర్ వేయడం జరిగింది. చక్కరాళ్ల గ్రామ సర్పంచ్ శ్రీరాములు చేతుల మీదుగా వేయించడం జరిగింది, చక్రల గ్రామానికి క్రింద గెరి కి నీటి కొరత లేకుండా చేయడం జరిగింది. నీటి కొరత లేకుండా చేసిన ఎంపీపీ నారాయణ దాసు కి మరియు సర్పంచ్ శ్రీరాములు కి చక్కరాళ్ల గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

## పి డిఎస్ యూ నూతన కమిటీని ఏర్పాటు

**హిందూపురం ఏప్రిల్ 16సూర్య న్యూస్** స్థానిక పట్టణం ముక్కడిపేట లొని ప్రభుత్వబి సి బాలుర హాస్టల్ లొ పి డి ఎస్ యూ నూతన కమిటీ ని బుధవారం ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బాబావలి మాట్లాడుతూ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కారానికి హాస్టల్ విద్యార్థులకు నిత్యవసరాల ధరలకు అనుగుణంగా మెస్ కాస్ఫోటిక్ ఛార్జీలు పెంచాలని అదేవిధంగా హాస్టల్స్ లో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. హాస్టల్ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యత మైన భోజనాన్ని అందించాలని కోరారు. అదే సందర్భంగా 17 మందితో హాస్టల్ నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. రాబోవు రోజుల్లో హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కారానికి ఈ కమిటీ ద్వారా పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా కార్యదర్శి బాబావలి, పిడిఎస్ యు జిల్లా కమిటీ సభ్యులు సాయిరాం,పి డి ఎస్ యు పట్టణ నాయకులు దిలీప్,తదితరులు పాల్గొన్నారు.



### వక్ఫ్ బోర్డు బిల్లు సవరణకు...

## వ్యతిరేకంగా భారీ ర్యాలీ

**మాచర్ల ఏప్రిల్ 16 సూర్య న్యూస్ :** వక్ఫ బోర్డ్ బిల్లు సవరణకు వ్యతిరేకంగా మాచర్ల పట్టణంలో బుధవారం నాడు ముస్లింలు భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక నూర్ మసీద్ నుండి ప్రారంభమైన ర్యాలీ సాగర్ రింగ్ రోడ్డు వరకు వెళ్లి తిరిగి తాసిల్దార్ కార్యాలయం వద్ద చేరు కొని వినతి పత్రం అందజేశారు. అనంతరం మైనార్టీ నాయకులు మాట్లాడుతూ వక్ఫ బోర్డు ను యదావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గడిచిన దశాబ్ద కాలం నుంచి ముస్లింలపై రాజకీయ నాయకుల అరాచకాలు ఎక్కువయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తమపై దృష్టిఉంచుకొని తమకు తగి న్యాయం చేయాలని కోరారు.



### బీటీపీ గ్రామంలో...

## సభ్యత్వ కార్డుల పంపిణీ

**రాయదుర్గం ఏప్రిల్ 16 సూర్య న్యూస్** రాయదుర్గం శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు గారి ఆదేశాల మేరకు ఈరోజు బీటీపీ గ్రామంలో ఎస్సీ సెల్ రాష్ట్ర కార్య నిర్వాహక



కార్యదర్శి చిన్న కృష్ణ ఆధ్వర్యంలో సభ్యత్వ కార్డులను పంపిణీ చేయడమైనది,రూ.100 లతో రూ.5 లక్షల ప్రమాద బీమా టీడీపీ సభ్యత్వం నమోదులో రూ. లక్ష కట్టిన వారికి శాశ్వత సభ్యత్వం అందించనున్నారు. రూ.100 చెల్లించి సభ్యత్వం తీసుకొన్న వారికి.గతంలో రూ.2 లక్షలుగా ఉన్న ప్రమాద బీమా సదుపాయాన్ని రూ.5 లక్షలకు పెంచారు. ఒక రూపాయి నుంచి ఆరంభమై నేడు 100 రూపాయలకు చేరిందని,అలాగే టీడీపీ సభ్యత్వ కార్డు ఉన్న వ్యక్తి మరణించిన రోజే అంత్యక్రియలకు రూ.10 వేలు అందించనున్నారు. దీంతో పాటు కార్యకర్తల కుటుంబాలకు విద్య, వైద్యం, ఉపాధి కోసం పార్టీ సాయం అందిస్తుంది. టీడీపీ మెంబర్ షిప్ తీసుకోవడం సమాజంలో ఒక గౌరవం, గుర్తింపుగా మారిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో టీడీపీ సభ్యత్వ పంపిణీ కార్యక్రమం ప్రారంభమైందని తెలిపారు.సభ్యత్వ కార్డును తీసుకున్న వారికి ఐదు లక్షల వరకు ప్రమాద బీమా వర్తిస్తుందని ఇతర సంక్షేమ పథకాలకు కూడా సభ్యత్వ కార్డు తీసుకున్న వారికి అనుకూలంగా ఉంటుందని తెలుగుదేశం పార్టీలో ప్రత్యేక గుర్తింపు కూడా ఉంటుందని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి చిన్న కృష్ణ, నియోజకవర్గం బీసీ సెల్ కార్యదర్శి బెస్త మూర్తి,గుమ్మఘట్ట ఐ టిడిపి అధ్యక్షులు రవి చంద్ర, ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి బీటీపీ అంజి, బెస్త సురేష్, రాజు, శర్మాస్ వలి,విజయ్,జాకిర్, నజీర్, స్వామి,తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.




# గోదావరిని తోడేస్తున్నారు.!

### ప్రమాదాలు జరుతున్న పట్టించుకోని అధికారులు..?

### చిన్నరాయిగూడెం ర్యాంపులో ఎదురెదురుగా ఢీ కొన్న లారీలు...క్యాబినేట్ లో ఇరుక్కున్న డ్రైవర్, నుజ్జయిన రెండు కాళ్ళు

### గుట్టుచప్పుడు కాకుండా హాస్పిటల్ కు తరలించిన కాంట్రాక్టర్లు...తీవ్రంగా గాయపడ్డ డ్రైవర్ కు న్యాయం చేయాలని డిమాండ్

**మణుగూరు ఏప్రిల్ 16 సూర్య న్యూస్:** నియోజకవర్గంలో ఇసుక అక్రమ తవ్వకాలు జోరుగా కొనసాగుతున్నాయి.



కాంట్రాక్టర్ల ధనదాహానికి గోదావరి రూపురేఖలు మారి పోతున్నాయి. రాత్రి పగలు అనే తేడా లేకుండా గోదావరి నుండి భారీ యంత్రాలతో ఇసుక అక్రమ రవాణా బరితెగింపు, లారీ డ్రైవర్ల పాలిట శాపంగా మారుతోంది. పిల్లి కళ్ళు మూసుకొని పాలు త్రాగుతూ నన్ను ఎవరూ చూడడం లేదన్న చందంగా బినామీ కాంట్రాక్టర్ల పరిస్థితి నెలకొందని పలువురు చర్చించుకుంటున్నారు. ఇసుక ర్యాంపుల్లో నిఘా నేత్రాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వ నిబంధనలు చెపుతున్న వాటిని భేఖాతార్ చేస్తూ మేనేజ్ చేసేందుకు టిజిఎండిసి అధికారులు ముడుపులను గట్టిగానే దండుకుంటునట్లు ఆరోపణలు వ్యక్త మవుతున్నాయి. మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని చిన్నరాయిగూడెం ఇసుక క్వారీలో (24 గంటలు) పగలు, రాత్రి అనే తేడా లేకుండా నడి గోదావరిలో ప్రొక్లైన్ పెట్టి లారీల ద్వారా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారు. అక్రమంగా ఇసుకను ఎక్కువ ట్రిపులు ఏ లారీ డ్రైవర్లు వేస్తే వారికి ఎక్కువ బేటా ఇస్తారు. ఇలా డ్రైవర్ల మధ్య పోటీ నెలకొనడంతో మద్యం మత్తులో లారీ డ్రైవర్లు అతివేగంతో నడుపుతున్నారు. అదే సమయంలో ఎదురెదురుగా రెండు లారీలు బలంగా ఢీ కొన్నాయి. ముందు క్యాబినెట్ దగ్గరకు నొక్కుకు పోవడంతో డ్రైవర్లు క్యాబిన్ ఇరుక్కున్నారు. ఒక డ్రైవర్ వి రెండు కాళ్ళు నుజ్జయినట్లు సమాచారం.



**గుట్టుచప్పుడు కాకుండా హాస్పిటల్ కు తరలింపు:–** ఇసుక ర్యాంపుల్లో బినామీ కాంట్రాక్టర్లు రాత్రి పగలు అనే తేడా లేకుండా ఇసుక అక్రమ రవాణా అవదులు దాటుతున్నాయి. ఆదివారం రాత్రి చిన్నరాయిగూడెం ర్యాంపుల్లో పట్టపగలే లారీల ద్వారా ఇసుక అక్రమ రవాణా చేస్తున్న క్రమంలో ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన డ్రైవర్ పరిస్థితి విషమంగా ఉండడంతో గుట్టుచప్పుడు కాకుండా ఖమ్మంలోని ప్రవేట్ హాస్పిటల్ కు తరలించినట్లు సమాచారం. సమాజంలో జరిగే చిన్న చిన్న విషయాలు కూడా సోషల్ మీడియా ద్వారా సమాజానికి తెలిసిపోతుంది. ఎలాంటి విషయాలైన సోషల్ మీడియా ద్వారా వచ్చిన సమాచారం మేరకు పోలీస్ శాఖ స్పంది స్తుంది. కానీ ర్యాంపులో జరిగిన ప్రమాదంపై పోలీసులు ఎందుకు స్పందించలేదో మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగి లింది. కానీ ర్యాంపుల్లో జరిగే అక్రమాలు, ప్రమాదాలు బయ టికి పొక్కకుండా అధికారులు సైతం జాగ్రత్తలు వహిస్తున్నా రని తెలుస్తోంది. కాంట్రాక్టర్లు ఇచ్చే తాయిలాలకు అలవాటు పడ్డ సంబంధించిన అధికారులు మొన్న జరిగిన ఘటనే ఉదాహరణగా చెప్పవచ్చు. తెలియకుండా ఇంకా ఇలాంటివి ఎన్ని జరిగి ఉండవచ్చని అధికారుల తీరుపై పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గాయపడిన డ్రైవర్ కు మెరుగైన వైద్యం అందించి, అతని కుటుంబానికి న్యాయం చే యాలని ప్రజా, కుల సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు.

**గోదావరి నుండి అర్ధరాత్రిలో ఇసుక రవాణాకు అనుమతులా.?..** పినపాక నియోజకవర్గం పరిధిలోని అశ్వాపురం మండలంలోని రామ్ నగర్, బట్టీలగుంపు మణుగూరు మున్సిపాలిటీలో కోడి ముత్తయ్య గుంపు, చిన్నరాయిగూడెం-1, చిన్నరాయిగూడెం-2 గ్రామాల్లో ఇసుక క్వారీలు ప్రభుత్వం మంజూరు చేసింది. గిరిజన సోసైటీలకు



కేటాయించిన ర్యాంపుల్లో స్థానికంగా ఉండే గ్రామస్థులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వం పదే పదే చెపుతున్నారు. అప్పుడప్పుడు కలెక్టర్, మైనింగ్ అధికారులు కూడా తనిఖీలు చేస్తున్నారు. అయిన టిజిఎండిసి అధికారులు మాత్రం కాంట్రాక్టర్లు ఇచ్చే తాయిలాలకు అలవాటుపడి నిబంధనలు తుంగలో తొక్కుతున్నారు. అర్ధరాత్రి నుండి ఉదయం వరకు గోదావరిలో భారీ యంత్రాలు పెట్టి భారత్ బెంజ్ లారీల ద్వారా మైదాన ప్రాంతంలో డంపింగ్ చేస్తున్నారు. ఇదంతా టిజిఎండిసి కనుసన్నల్లోనే నడుస్తుంది. లోడింగ్ పాయింట్ లో ఇసుక లేక పోయినా ఆన్ లైన్ బుకింగ్ పెడుతూ.. కాంట్రాక్టర్లు అడ్డదారులు తొక్కేందుకు అర్ధరాత్రిపూట గోదావరి నుండి బయటకు డంపింగ్ చేసేందుకు టిజిఎండిసి అధికారులు ప్రోత్సహించడం వలన లారీ, ప్రొక్లైన్ డ్రైవర్లు మితిమీరిన వేగంతో లారీలను నడుపుతూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ఇప్పటికైనా బడా కాట్రాక్టర్లు చేసే ఇసుక అక్రమాలకు అడ్డుకట్ట వేసి రేవంత్ సర్కారు అమలు చేసిన నూతన ఇసుక పాలసీ సక్రమంగా అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

**టిజిఎండిసి పీఓ శంకర్ నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా** చిన్నరాయిగూడెం ర్యాంపులో జరిగిన ప్రమాదం గురించి సమాచారం తెలుసుకొనేందుకు టిజిఎండిసి పీఓ శంకర్ నాయక్ కు ఎన్ని సార్లు ఫోన్ చేసిన స్పందన లేదు. సొసైటీ సభ్యులకు కూడా రెస్పాండ్ అవ్వడం లేదు. బినామీ కాంట్రాక్టర్లు ఫోన్ చేస్తే ఒక్క రింగ్ కే లిఫ్ట్ చేసి సమాధానం చేస్తున్నారు. నదిలో జరిగే అక్రమాల నిధి కోసమే ఆయన తీరు ఉన్నట్లు పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### అగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరు

## అవగాహన కలిగి ఉండాలి

అగ్నిమాపక అధికారి సునీల్ కుమార్

**పులివెందుల ఏప్రిల్ 16 సూర్య న్యూస్:** అగ్నిప్రమాదాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అగ్నిమాపక అధికారి సునీల్ కుమార్ పేర్కొన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా బుధవారం పులివెందుల పట్టణం లోని స్థానిక రోటరీ పురంలో మహిళలకు అగ్ని ప్రమాదాల నివారణ పై తమ సిబ్బందితో కలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ఎక్కువగా అగ్ని ప్రమాదాలు జరుగుతూ ఉంటాయని వంట గ్యాస్ సిలిండర్ల ను వంట అయిపోయిన వెంటనే ఆపివేయాలని వంట చేసే సమయంలో అజాగ్రత్తగా ఉండరాదని అన్నారు. వివిధ ప్రమాదాలు జరిగినప్పుడు ఏ విధంగా సమర్ధవంతంగా ఎదుర్కోవాలనే విషయాలను తెలియజేయడం తో పాటు డెమో ద్వారా ప్రజలకు అవగాహన కల్పించి, ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు అగ్నిమాపక సిబ్బందికి సమాచారము అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.




### మాధవరంలో 23న మహానేత...

## అంబేద్కర్ నాటకం

నాటక కరపత్రాలను విడుదల చేసిన తహాశిల్దార్

**మంత్రాలయం ఏప్రిల్ 16 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని మాధవరం గ్రామంలో ఏప్రిల్ 23న నిర్వహించే సంఘం శరణం గచ్చామి నాటక కళా రూపాన్ని జయప్రదం చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఆనందబాబు కోరారు.బుధవారం మంత్రాలయం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో సామాజిక చైతన్య సాంస్కృతిక కళా ఉత్సవం నాటక కరపత్రాన్ని తహసీల్దార్ సల్కాపురం రవి చేతుల మీదుగా, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యం డి ఆనంద్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు హెచ్ జయరాజు, మండల కార్యదర్శి జి అంజి, ఉపాధ్యక్షులు మారెప్ప, సురేష్, నాయకులు ఇజ్రాయిల్, ఎలీషా, దేవా విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భావజాలాన్ని, సమైక్యత సిద్ధాంతాన్ని ప్రజల్లో మరింత బలంగా తీసుకుపోవడంలో భాగంగానే సంగం శరణం గచ్చామి అనే నాటకాన్ని రాష్ట్రవ్యాప్తంగా వేయిస్తున్నామన్నారు. ఏప్రిల్ 21న పెద్దకడుబూరు నుండి మొదలవుతున్న ఈ జ్ఞానయుద్ధం, 22న కర్నూలు మండలం ఉల్చాల, 23న మంత్రాలయం మండలం, మాధవరం. 24న ఎమ్మిగనూరు పట్టణం, 25న ఎమ్మిగనూరు మండలం ఏనుగుబాల, 26న కర్నూలు జిల్లా కేంద్రంలో వేస్తున్నామన్నారు. ప్రజలందరూ అంబేద్కర్ నాటకాలను ఆదరించి అత్యధిక సంఖ్య లో హాజరై జయప్రదం చేయాలన్నారు.



# వక్స్ భూములను దోచుకునే కుట్ర

### సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలి: సిపిఐ, కాంగ్రెస్

**ఎమ్మిగనూరు టౌన్ ఏప్రిల్ 16 సూర్య న్యూస్** సర్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మిగనూరు పట్టణంలో బుధవారం రోజున సిపిఐ,కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమప్ప సర్కిల్ నందు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి సమీవుల్లా అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా సిపిఐ పట్టణ కార్యదర్శి జి,రంగన్న, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాసిం వలి పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల ముందు 'సబ్ కా వికాస్,సబ్ కా సాత్' అని చెప్పిన బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిక ముస్లిము మైనారిటీలపై కక్ష సాధింపు చర్యలు చేస్తోందని విమర్శించారు.ఇందుకు ట్రిపుల్ తలాక్, 370 ఆర్టికల్ రద్దు,సిఎఎ,ఇప్పుడు వక్ఫ్ బోర్డు వంటివి ఉదాహరణ అని చెప్పారు. బ్రిటిష్ కాలం నుంచి ఉన్న వక్స్ బోర్డును రద్దు చేసి ముస్లిముల మనోభావాలను వెబ్బతీసిందని, ఆ ఆస్తులు ప్రభుత్వానికో లేదా ఏ సంస్థకో చెందినవి కావని, ముస్లిముల అభివృద్ధి కోసం పూర్వీకులు దానధర్మాలు చేసి ఇచ్చిన ఆస్తులని స్పష్టం చేశారు. ఈ ఆస్తులపై బిటిపి ప్రభుత్వం కన్నేసిందని, సవరణ పేరుతో వాటిని దోచుకోవాలని కుట్ర




పన్నుతోందని తెలిపారు. ఈ చట్టానికి మద్దతు తెలిపిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ రాబోయే రోజుల్లో మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ముస్లిములకు రక్షణగా ఉంటామని ఎన్నికలకు ముందు చెప్పి, ఇప్పుడు వెన్నుపోటు పొడవడం బాధాకరమని అన్నారు. స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది ముస్లిము పండితులు, ఉలమాలు, మేధావులు ప్రాణాలర్పించారని, ఆ చరిత్రను బిజెపి ఒకసారి చదువుకోవాలని సూచించారు. ఇప్పటికే కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, జార?ండ్ రాష్ట్రాలు ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వంపునరాలోచించి వక్స్ సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని లేనిపక్షంలో అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని పెద్ద ఎత్తున పోరాటం చేపడతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు దాదావళి,కాజా, తిమ్మ గురుడు,ఇస్మాయిల్, మాలిక్, నరసింహులు, వెంకటేష్, ఖాదర్,అజార్,నాగ్రుద్దీన్, అబ్దుల్లా, ఎల్లప్ప, నాగరాజు, విష్ణు,శేఖర్,కాంగ్రెస్ నాయకులు ఎన్ఎస్ యువై జిల్లా అధ్యక్షుడు వీరేష్ యాదవ్, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ ఆసిఫ్, హజరత్ అలీ, షబ్బీర్, వెల్ఫేర్ ఇండియా పట్టణ కార్యదర్శి అబ్దుల్ హకీం తదితరులు పాల్గొన్నారు.

సూర్య



### మజ్జిగ పళ్ళు పంపిణీ చేసిన మహర్షి వాల్మీకి బోయ సంఘం

## ప్రెసిడెంట్ సురేష్ నాయుడు



డోన్ ఏప్రిల్ 16 సూర్య న్యూస్ మహర్షి వాల్మీకి బోయ సంఘం ఆంధ్రప్రదేశ్ స్టేట్ ప్రొఫెషనల్ వింగ్ ప్రెసిడెంట్ మల్యాల గ్రామానికి చెందిన బోయ సురేష్ నాయుడు ఆధ్వర్యంలో డోన్ పట్టణంలోని పాత బస్టాండ్ నందు వందలాది ప్రజలకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేసి పట్టణంలోని పలు ప్రాంతాలలో నిర్భాగ్యులకు ఐదు రకాల పళ్ళను అందించారు. ఈ కార్యక్రమంలో మహర్షి వాల్మీకి బోయ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గౌరీశ్వర్ నాయుడు,సభ్యులు ఉపేంద్ర నాయుడు,శివ,రమేష్, మహేంద్ర,కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

### ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలిపిన

## రాష్ట్ర మంత్రివర్గానికి కృతజ్ఞతలు

: రాష్ట్ర ఎమ్మార్పీఎస్ నాయకులు అందిరయ్య

సి.బెళగల్ ఏప్రిల్ 16 సూర్య న్యూస్ : మండల కేంద్రంలోఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ కు క్యాబినెట్ ఆమోదం తెలిపిన సందర్భంగా మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నాగరాజు ఆధ్వర్యం లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గౌరవ నారా చంద్రబాబు నాయుడు గారికి క్యాబినెట్ మంత్రివర్యులకు మాదిగ ఎమ్మెల్యేలకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారుఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా



%మీరా% రాష్ట్ర నాయకులు అందిరయ్య ట%వీ%రా%ఊగారు పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఏనాడు కూడా ఏ ప్రభుత్వాలు కూడా ఏ ప్రజాసంఘాలు కూడా ఏ హిందూ సంఘాలు కూడా ఏ కుల సంఘాలు కూడా ఏ పరిశోధకులు కూడా ఏ సంపన్నులు కూడా షెడ్యూల్ ఎస్సిలు 59 కులాలు వారు అత్యంత వెనుక పడిన కులాల కోసం ఈ సమాజంలో అణగారిపోయారు అని ఒక్కరు కూడా మా పక్షాన నిలపడి పోరాటం చేసిన పాపాన పోలేదు.కానీ ఒకే ఒక ధర్మ నీతి పరులు ఆది జాంబవంతుని వారసులు మాదిగలు పెద్ద మాదిగ పాత్ర పోషించి ప్రాణాలను పణంగా పెట్టిమా అత్యంత వెనుక బడిన కులాల దక్కల చిందు గోసంగి బైండ్ల జఘం మొదలగు కులాలకు ప్రాణం పోసి సమాజంలో గౌరవంగా బ్రతకండి మీ హక్కులకోసం పోరాడండి మాతో కలిసి రండి అని పిలుపు నిచ్చిన మహానుభావులు మాదిగలు ఈనాడు మనం చూస్తున్నాం 15/04/2025 నఎస్సి వర్గీకరణ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంలతో పోరాడి తెచ్చిన మాదిగలు మా జాతికి జాతులకు మేలు జరగాలి అని సహృదయంతో అందరిని కలుపుకొని ప్రభుత్వ అవకాశాలు అందాలి మా లాగ గౌరవంగా జీవించాలి ప్రకతి లోకాన్ని ఎలా ప్రేమిస్తుందో అదే మాదిరి మమ్ములను మాదిగలు వారి ప్రేమకు దగ్గరకు చేసుకొని కలిసి రండి కలిసి బ్రతుకుదాం అని అమ్మ ప్రేమను చూపిన అన్నయ్యలు మా పెద్ద మాదిగలు"రాసే కలాలు కరిగిపోయే అంత త్యాగ గుణం ఉన్న చేరిత్ర కారులు మా మాదిగలు వారి గురించి ఎంత రాసిన తక్కువే ఎందుకంటే భూమికి ఉన్న గుణం నా మాదిగలకు ఉన్న అమ్మ తనం తల్లి కె తెలుస్తుంది పురిటి నెప్పులు బిడ్డదే భవిష్యత్ తల్లిదే మా భవిష్యత్తు పెద్ద మాదిగలదే అందుకే మా వెనుక బడిన కులాలు అజాతం రుణ పడి ఉంటాం మీతో కలిసి బ్రతుకుతాం. 30 ఏళ్ల పోరాటంలో వెనకడుగు వేయండి వీరుడా మా మందకృష్ణ మాదిగ కి అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గర్వ చంద్రబాబు నాయుడు గారికి యావత్ మాదిగ జాతి తరుపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అని అన్నారు..ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జోగులాంబ గద్వాల జిల్లా ఎమ్మార్పీఎస్ కో కన్వినర్ బండారి డేవిడ్ మాదిగ పోల్కల్ గ్రామ ఎంపిటిసి నాగార్జున, మాదిగ హెూటల్ భీమన్న, మద్దిలేటి తిమోతి, బుడ్డన్న, శీను, నరసింహులు, రత్నం తదితరులు పాల్గొన్నారు.

### బాలకృష్ణ ఆశీస్సులతో మున్సిపాలిటీ

## సమగ్ర ప్రగతిపై సదస్సులో చర్చిస్తా

: మునిసిపల్ చైర్మన్ రమేష్ కుమార్

హిందూపురం ఏప్రిల్ 16సూర్య న్యూస్ పదహారవ ఆర్థిక సంఘం సభ్యులుగా మునిసిపల్ చైర్మన్పాలిటీల సమగ్ర ప్రగతిపై సదస్సులో సమగ్రంగా చర్చించడానికి చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ నియమితులైనారు. రేపు తిరుపతిలో జరగబోవు 16 వ ఆర్థిక సంఘం సమావేశంలో మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్



కుమార్ హాజరుకానున్నారు. ఈ సందర్భంగా బుధవారం మునిసిపల్ కార్యాలయం మున్సిపల్ చైర్మన్ ఛాంబర్ లో కౌన్సిలర్ లతో 16 వ ఆర్థిక సంఘం గురించి అవగాహన కోసం సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో మాట్లాడుతూ 16 వ ఆర్థిక సంఘంలో రాష్ట్ర వ్యాప్తంగా 15 మంది సభ్యులు కార్పొరేషన్ చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్ లు పాల్గొంటారని అందులో రాయలసీమలో ముగ్గురు రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసిందన్నారు. ఈ సదస్సులో నందమూరి బాలకృష్ణ ఆశీస్సులతో తాను కూడా ఉండడం గర్వంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తులో మున్సిపాలిటీల సమగ్ర ప్రగతిపై సదస్సులో చర్చించడానికి వారు తెలిపారు.ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీని కలిసిన మత్స్యకార నాయకుడు



విడవలూరు ఏప్రిల్ 16 సూర్య న్యూస్ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు శాసన మండలి సభ్యులు బీద రవిచంద్రని ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ మత్స్యకార కులాల సంక్షేమ సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు అవుల వాను బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. విజయవాడలోని ఆయన కార్యాలయంలో కలిసిన మీరు శాలువాతో సత్కరించారు. ఈయన వెంట మాజీ రాష్ట్ర ఆక్వా చైర్మన్ కొండూరు పోలిశెట్టి మరియు రంగం గారి గోవింద్ ఉన్నారు.

### ఫీజు రీయింబర్స్మెంట్ బకాయలు చెల్లించకుండా విద్యార్థులను

# మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం

**ఫీజులు చెల్లించాలంటూ విద్యార్థులపై ఒత్తిడి చేస్తున్న ప్రైవేటు కళాశాలలు...ఫీజులు చెల్లించలేక పనులకు వెళ్తున్న విద్యార్థులు**

**విద్యావ్యవస్థలో సమూల మార్పులు తెచ్చింది జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలోనే**

**విద్యార్థుల్ని విద్యకి దూరం చేసే కూటమి చర్యలపై వైస్సార్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఉద్యమ్యం సాగిస్తాం**

గుంతకల్లు ఏప్రిల్ 16సూర్య న్యూస్ : అనంతపురం జిల్లా గుంతకల్లు నగరంలో వైస్సార్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంశీ యాదవ్ మాట్లాడుతూ ఇంజినీరింగ్, డిగ్రీ, ఫార్మసీ, ఎంబీఏ కోర్సులు చదువుతున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్ బకాయిల్ని కూటమి సర్కారు చెల్లించని కారణంగా విద్యార్థులు ఉన్నత చదువులకి దూరమవుతున్నా రని తెలిపారు కూటమి ప్రభుత్వ పది నెలల పాలనా కాలంలో విద్యార్థులకు ఫీజులు రాక ఉన్నత విద్య కి దూరం అవుతున్నారని మండి పడ్డారు. గత బకాయిలు 3,900 కోట్ల రూపాయిలకు ప్రభుత్వం కేవలం 1300 కోట్లు మాత్రమే విడుదల చేసిందన్నారు. అది కూడా మాజీ సీయం జగన్ మోహన్ రెడ్డి యువత పోరు కి పిలుపునిచ్చి రాష్ట్ర వ్యాపితంగా ఉద్యమించిన తర్వాతే విడుదల చేసిందని పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరం లో 3,900 కోట్ల రూపాయలు చెల్లించాలన్నారు. కానీ కేవలం బడ్జెట్ లో 2500 కోట్లు మాత్రమే కేటాయింపులు చేసారని తెలిపారు. పరీక్ష ఫీజుల కోసం కోర్సు ఫీజు మొత్తం చెల్లించాలని యాజమాన్యాలు విద్యార్థుల్ని తీవ్రంగా ఇబ్బందులు పెడుతున్నా కానీ ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. విద్యార్థుల్ని కళాశాల యాజమాన్యాలు ఇబ్బందులు పెడుతుంటే విద్యా శాఖా



మంత్రి నారా లోకేష్ నిద్ర పోతున్నారా అని ప్రశ్నించారు. గత జగన్మోహన్ రెడ్డి హయంలో ప్రతీ క్వార్టర్ ఫీజు ఏ నెలలో ఇస్తున్నారో స్పష్టంగా పత్రికల్లో ప్రకటనలిచ్చి మరీ విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేసారని పేర్కొన్నారు. కూటమి పాలనలో కళాశాల ఖాతాల్లోకే మంజూరు చేస్తామని తెలిపి ఇవ్వడం లేదని దుయ్య బట్టారు. సెమిస్టర్ వారీగా ఫీజులు చెల్లించాలని యాజమాన్యాలు విద్యార్థుల్ని ఒత్తిడి చేస్తుంటే వాటిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. విద్యార్థుల్ని విద్యకి దూరం చేసే కూటమి చర్యలపై ఉద్యమిస్తామని హెచ్చరించారు. విద్యార్థుల ఫీజు బకాయిల్ని తక్షణమే విడుదల చేయాలని, ఫీజుల కోసం విద్యార్థుల్ని వేధించే కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఆయన



డిమాండ్ చేసారు, నియోజకవర్గ అధ్యక్షులు నక్క నారప్ప మాట్లాడుతూ విద్యార్థులు మరియు వారి తల్లి తండ్రుల ఆవేశానికి గురి అవ్వక తప్పదు అని విద్యా అభివృద్ధి చెందించక మంత్రి విద్యా వ్యవస్థ ల నాశనానికి పునుకున్నారు అని తెలిపినారు త్వరలో ఉద్యమాలు కూడా బలంగా చేస్తామ అని కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు కార్యక్రమంలో విద్యార్థి విభాగం పట్టణ నాయకులు మని, శాంతు, గణేష్,జయరెడ్డి, ఫయాజ్,పవన్,ప్రదీప్,విష్ణు సాయి యాదవ్, శర్మస్, సూర్య,రాహుల్ రెడ్డి, నరసింహ,రాజు, రాజశేఖర్ యాదవ్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

### రైట్ టు ఫోరం ఫర్ ఆర్టీఐ...

## జిల్లా సలహాదారులుగా బోవిళ్ళ వీరారెడ్డి



కడప బ్యూరో ఏప్రిల్ 16సూర్య న్యూస్ : రైట్ టు ఫోరం ఫర్ ఆర్టీఐ జిల్లా సలహాదారులు గా బోవిళ్ళ వీరారెడ్డి ని నియమించినట్లు వ్యవస్థాపక అధ్యక్షులు పాపిరెడ్డి రాజశేఖర్ రెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీచేశారు.రైట్ టు ఫోరం ఫర్ ఆర్టీఐ అవినీతి రహిత సమాజం కోసం పాటుపడుతుందని, సమాచార హక్కుచట్టాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్య పరచాలని, చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సమాజంలో మార్పు కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు. నియోజకవర్గ,జిల్లా వ్యాప్తంగా ఆర్ ఎఫ్ ఆర్టీఐ విస్తరణకు తనవంతు కష్టపడి చేయాలని బాధ్యతలు అప్పగించారు.ఈ సందర్భంగా జిల్లా సలహాదారులు వీరారెడ్డి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో తనవంతు కష్టపడి పనిచేస్తానని,సమాచార హక్కుచట్టం ప్రజల చేతిలో వజ్రాయుధం లాంటిదని ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి సాయశక్తులా కృషి చేస్తానన్నారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన చౌళూరు మధుమతి రెడ్డి




హిందూపురం ఏప్రిల్ 16 సూర్య న్యూస్ : హిందూపురం రూరల్ మండలం చౌళూరు పంచాయతీ వెంకటాపురం గ్రామంలో నారాయణప్ప కుమారుడు ఆహ్వానం మేరకు వివాహ వేడుకలలో పాల్గొని వధూవరులను హిందూపురం నియోజకవర్గం వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు చౌళూరు మధుమతి రెడ్డి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కృష్ణవేణి నాగరాజు,లోకేష్ రెడ్డి, నారాయణప్ప,మోహన్ , సురేష్,రమేష్,వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### పేదరికంలో ఇంటర్మీడియట్ ఫలితాల్లో

## వికసించిన విద్యా కుసుమం

హిందూపురం ఏప్రిల్ 16 సూర్య న్యూస్ : స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో గత మార్చి నెలలో జరిగిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో వొకేషనల్ కోర్సు లో కుమారి నీరుగంటి వాణి ఒక పేదరిక విద్యార్థిని 978/1000 మార్కులు సాధించి



రాష్ట్రస్థాయిలో ర్యాంకును సాధించింది .ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో ర్యాంకు సాధించిన విద్యార్థినిలకు రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన షైనింగ్ స్టార్స్ లో ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా బహుమతి పొందినందుకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. అనురాధ ,అధ్యాపక, అధ్యాపకేతర బృందము వాణి నిఅభినందించారు ,ప్రథమ ద్వితీయ ,సంవత్సర ఇంటర్మీడియట్ ఫలితాలలోను అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. మొదటి సంవత్సరం పరీక్షల మొత్తం 309 మంది పరీక్షలు రాయగా అందులో 193 మంది ఉత్తీర్ణులయ్యారని 62.4%, ద్వితీయ సంవత్సరంలో ఫలితాల్లో పరీక్షకు 225మంది పరీక్ష రాయగా 186 మంది విద్యార్థినీలు పాసయ్యారని 82.6% ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపల్ డాక్టర్ అనురాధ తెలిపారు.

# ప్లేస్‌మెంట్‌లో పెద్ద విజయం

**నేషనల్ డిగ్రీ కళాశాల నుంచి 70 మంది మల్టీనేషనల్ కంపెనీలకు ఎంపిక**

**విద్యార్థుల ప్రతిభకు రుజువు: టీసీఎస్, విప్రో, అమెజాన్ వంటి దిగ్గజాల్లో ఉద్యోగాలు**

**డిగ్రీతో పాటు ఉద్యోగం లక్ష్యం - నేషనల్ కళాశాల దిశగా విజయమైన అడుగులు**

**ప్లేస్‌మెంట్ ఘనవిజయం - సాయి కుమార్, వేణుగోపాల్ కు అభినందనలు...భవిష్యత్ బలంగా నేషనల్ డిగ్రీ కళాశాల విద్యార్థులు**

**ఉద్యోగాలుగా విజయగాథ - నేషనల్ డిగ్రీ విద్యార్థుల ప్రాభవం....మల్టీనేషనల్ కంపెనీలకు నేషనల్ డిగ్రీ స్టూడెంట్స్ హాట్ పిక్స్**

నంద్యాల ఏప్రిల్ 16సూర్య న్యూస్ : నేషనల్ డిగ్రీ కళాశాల కు చెందిన ఫైనల్ ఇయర్ విద్యార్థులు 70 మంది వివిధ మల్టీ నేషనల్ కంపెనీ లలో ఉద్యోగాలు సాధించినట్లు నేషనల్ విద్యా సంస్థల అధినేత డా. యస్. ఇంతియాజ్ అహ్మద్ పేర్కొన్నారు. బుధ వారం నాడు కళాశాల ప్రాంగణం లో ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన విజేతల అభినందన కార్యక్రమం నకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024..2025 విద్యా సంవత్సరంలలో తమ కళాశాలలో బి. సి. ఏ., బి యస్. సి(కంప్యూటర్స్)., బి. కామ్ (కంప్యూటర్స్) తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు విప్రో టెక్నాలజీస్..16, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ( %జు%).. 27, ఫాక్సకాన్ కంపెనీ..10, అమెజాన్.. 3, డాలాయిట్ 2 ఇన్ఫోసిస్..2, కాల్స్ టెక్నాలజిస్ 5, ట్రూ ప్రాజెక్ట్ 10 ఆలసెంట్ బిజినెస్ సొల్యూషన్స్.. 4 ఉద్యోగాలకు ఎంపికైనట్లు తెలిపారు.1994 లో కళాశాల స్థాపించిన నాటి నుండి నేటి వరకు తమ కళాశాల విద్యార్థులు ప్రతీ







సంవత్సరం వందల మంది విద్యార్థులు ప్రముఖ బహుళ జాతి సంస్థలు నిర్వహించే ప్రాంగణ ఎంపికలలో తమ ప్రతిభ కనబరచి ఉద్యోగాలను సాధిస్తూ, కళాశాల కీర్తిని ఇనుమడింప జేసినట్లు తెలిపారు.తమ కళాశాలలో చదివే ప్రతీ విద్యార్థికి డిగ్రీ పట్టా తో పాటు కనీసం ఒక కంపెనీ లో ఉద్యోగాన్ని కల్పించాలనే సంకల్పం తో తాము చేస్తున్న కృషికి ఈ రోజు మా విద్యార్థులు సాధించిన ఈ అద్భుత ఫలితాలు నిదర్శనం గా నిలుస్తాయని అన్నారు. ఇంకో 45మంది విద్యార్థులు వివిధ కంపెనీల ఇంటర్వ్యూ లకు హాజరై, తుది ఫలితాల కొరకు ఎదురు చూస్తున్నారని తెలిపారు.ఉద్యోగాలు సాధించిన ప్రతీ విద్యార్థికి కంపెనీ ద్వారా వచ్చిన నియామక పత్రాలను ఆయన అందజేశారు. ఇంత భారీ సంఖ్యలో ఉద్యోగాలు సాధించేలా విద్యార్థులకు కావలసిన నైపుణ్యాలను అందించి, వారిని విజేతలు గా నిలపడంలో నిరంతర కృషి చేసిన డిగ్రీ కళాశాల ప్లేస్‌మెంట్ అధికారి సాయికుమార్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్ లను ఆయన అభినందించారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### మాజీ ఎంపీటీసీ రవిశంకర్ మేనకోడలు

## వివాహ వేడుకలో పాల్గొన్న- మాజీ ఎమ్మెల్యే కొరముట్ల



**రైల్వే కోడూరు 16 సూర్య న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం ముక్క వారి పల్లె మాజీ ఎంపీటీసీ వైసిపి నాయకులు ఆరవ రవిశంకర్ మేనకోడలు మానస వివాహ వేడుకకు రైల్వేకోడూరు మాజీ ఎమ్మెల్యే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ముఖ్య అతిధిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తుల రిజిస్ట్రేషన్

### ఎంపీడీఓ కార్యాలయం గుమ్మఘట్ట

**రాయదుర్గం ఏప్రిల్ 16 సూర్య న్యూస్** గుమ్మఘట్ట మండల ప్రజలకు శుభవార్త, 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా బ్యాంకు లింకేజి కింద ఎస్సీ ప్రజలకు




మంజూరైన సబ్సిడి రుణాల కోసం ఈనెల 14 నుండి మే 10వ తేది వరకు ఆన్లైన్లో ధరఖాస్తు చేసుకోవాలని గుమ్మగట్ట, యం.పి.డి.ఓ బి. రామక్రిష్ణ తెలిపారు,మే 11 నుండి 20వ తేదీ వరకు యూనిట్లకు లబ్ధిదారుల ఎంపిక పక్రియ జరుగుతుందని తెలిపారు మండలములో అర్హత కలిగిన ఎస్సీ ప్రజలు రుణాల కోసం apobmms.apcfss.in వెబ్ సైట్లో నమోదు చేసుకోవాలని తెలిపారు సబ్సిడి రుణం ధరఖాస్తు చేసుకునే ఎస్సీ లబ్ధిదారుడు కచ్చితంగా , తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు,కలిగి ఉండాలన్నారు ఒక కుటుంబం నుండి ఒక్కరే మాత్రమే సబ్సిడి రుణం పొందాలని, ఉద్యోగులు, విద్యార్థులు సబ్బిడి రుణం పొందుటకు అనర్హులు, మండలములోని అర్హులైన లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

### ప్రతి పౌరుడు చరవాణిలో మన మిత్ర పేరిట వాట్సాప్ గవర్నెన్స్

## నెంబరు సేవ్ చేసుకోండి

### మన మిత్ర పేరుతో వాట్సాప్ గవర్నెన్స్ నెంబరు 9552300009 ఇంటింటికి వెళ్లి వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రజల్లో విస్తృత అవగాహన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ఏప్రిల్ 16 సూర్య న్యూస్ :** మనమిత్ర పేరుతో వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవలను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ జి.




రాజకుమారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందు కోసం అధికారిక వాట్సాప్ నంబర్ 95523 00009 ప్రభుత్వం కేటాయించడం జరి గిందన్నారు. పౌరసేవలు అందివ్వడంతో పాటు ప్రజల నుంచి వినతులు స్వీకరించేం దుకు, వారికి అవసరమైన సమాచారాన్ని చేరవేసేందుకు వీలుగా వాట్సప్ గవర్నెన్స్ ను ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. ప్రస్తుతం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 254కి పైగా సేవలు అందిస్తుందన్నారు. జూన్ నెలకు 500కు పైగా సేవలందించాలనే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. తదుపరి దశలో వెయ్యికి పైగా సేవలందించాలన్నది ప్రభుత్వం లక్ష్యమని కలెక్టర్ తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా వాట్సాప్ గవర్నెన్స్ ను ఐటీ, రియల్ టైం గవర్నెన్స్ శాఖ అందుబాటులోకి తెచ్చిందని కలెక్టర్ తెలిపారు. పౌరులందరూ తమ మొబైల్ ఫోన్లో మనమిత్ర పేరిట 95523 00009 అనే నంబర్ను సేవ్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. చదువురాని వారు కూడా కేవలం వాయిస్ మెసేజ్ ద్వారా కూడా పనిచేసేలా చాట్ బాట్ ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ వాట్సాప్ గవర్నెన్స్ వినియోగించుకునేలా సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. పరీక్షల హాల్ టికెట్లు కూడా విద్యార్థులు వాట్సాప్ ద్వారా పొందవచ్చన్నారు. ప్రస్తుతం తెలుగు, ఆంగ్ల భాషల్లో సేవలందిస్తున్నామన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రజల్లో విస్తృత అవగాహన తీసుకొచ్చేందుకు ఇంటింటికి కరపత్రాలను కూడ పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పౌరులు ఇంటి నుంచి బయటకు రావాల్సిన అవసరం లేకుండా ఒకే వాట్సప్ మెసేజ్ తో పౌర సేవలను అందుబాటులోకి తీసుకొని రావడమే మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఓబీసీ, ఈడబ్ల్యూఎస్, ఆదాయ, నో ఎర్నింగ్,, ఇలా వివిధ శాఖలకు సంబంధించిన అనేక సర్టిఫికెట్లు వాట్సప్ ద్వారా పొందవచ్చని తెలిపారు. అలాగే విద్యుత్తు బిల్లులు. ఆస్తి పన్నుల వంటివి ఈ అధికారిక వాట్సప్ ద్వారా చెల్లించవచ్చన్నారు. ట్రేడ్ లైసెన్సులు, రెవెన్యూ శాఖకు సంబంధించి ల్యాండ్ రికార్డులు, వివిధ సర్టిఫికెట్లు పొందవచ్చని కలెక్టర్ తెలిపారు. ఏపీఎస్ఆర్టీసీ టికెట్ బుకింగ్, క్యాన్సిలేషన్, జర్నీ రిమైండర్, ట్రాకింగ్ సర్వీసు, రిఫండ్, పీడ్బ్యాక్ తదితర సేవలు వాట్సప్ ద్వారా పొందవచ్చని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

### రోడ్డు ప్రమాదాల నివారణకు...

## డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

**కర్నూలు ఏప్రిల్ 16సూర్య న్యూస్ :** జిల్లా ఎస్పీ ఆదేశాలతో రోడ్డు ప్రమాదాల నివారణకు కర్నూలు పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేశారు.మద్యం తాగి





వాహనం నడపడం వల్లే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతు న్నాయని పోలీసులు పలు ప్రాంతా ల్లో డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. రోడ్డు ప్రమాదాల నివార ణపై ప్రత్యేక దృష్టి సారించారు. నిబంధనలు పాటించని మరియు మద్యం సేవించి వాహనాలు నడిపిన వారి పై కేసులు నమోదు చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నిత్యం పెరిగిపోతున్నాయని మద్యం తాగి వాహనాల పై ఎక్కి ఇష్టానుసారంగా డ్రైవ్ చేస్తూ ప్రజల ప్రాణాల పైకి తెస్తున్నారని వాటిని అరికట్టేందుకే ఈ ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు. ఫిబ్రవరి నెలలో 1022 కేసులు, మార్చి నెలలో 702 కేసులు,ఏప్రిల్ 15 వ తేది వరకు 319 కేసులు నమోదు చేశారు. ఒక్కొక్కరి పై 3 వేల వరకు జరిమానా విధించారు.

# అభివృద్ధే అజెండాగా చంద్రబాబు పాలన

### ధాన్యం అమ్మిన 24 గంటలలో అన్నదాతల అకౌంట్లలో డబ్బులు వేశాం...13 ఏళ్ళ షుగర్ ఫ్యాక్టరీ సమస్యకు పరిష్కారం సాధించాం

### ఐదేళ్లుగా తట్టెడు మట్టి వేయని గ్రామీణ రోడ్ల రూపు రేఖలు మార్చాం- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.

**కోవూరు ఏప్రిల్ 16 సూర్య న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక కోవూరు గ్రామాభివృద్ధి కోసం 2 కోట్ల రూపాయలకు పైగా నిధులు వెచ్చించామన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా ఆమె కోవూరు గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆమె 25 లక్షల వ్యయంతో నిర్మించిన కైలాసభూమి రోడ్డు ప్రారంభోత్సవం చేశారు. కోనేటి కయ్యలు ప్రాంతంలో 8,9 వార్డులలో పర్యటించిన ఆమె ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. స్థానిక సమస్యలను ప్రజలు ఆమె దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ కోనేటి కయ్యల ప్రాంతంలో శిథిలావస్థకు చేరిన ఆయుర్వేద ఆసుపత్రి పునర్నిర్మించేందుకు కృషి చేస్తానన్నారు. తుప్పు పట్టి వున్న ఇనుప ఎలక్ట్రికల్ స్తంభాల స్థానంలో కొత్తగా సిమెంట్ స్తంభాలు వేయిస్తానన్నారు. 13 సంవత్సరాలుగా అపరిష్కృతంగా వున్న కోవూరు షుగర్ ఫ్యాక్టరీ రైతులు, కార్మికుల సమస్యకు త్వరలోనే పరిష్కారం దొరుకుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. కోవూరు నియోజకవర్గ రైతులు సహకార కేంద్రాల ద్వారా అత్యధిక ధాన్యం విక్రయించి రికార్డు సృష్టించార న్నారు. గతమెన్నడూ లేని విధంగా ధాన్య సేకరణ చేసిన 24





గంటలలో అన్నదాతల అకౌంట్లో డబ్బులు వేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. చంద్రబాబు నాయుడు పాలనలో రైతన్నలు సంతోషంగా వున్నారన్నారు. పాఠశాలలు పునః ప్రారంభం అయ్యాక బడి ఈడు పిల్లలున్న ప్రతి తల్లి అకౌంట్లో తల్లికి వందనం పథకం ద్వారా డబ్బులు జమ చేస్తామన్నారు. వేట విరామం సందర్భంగా మత్స్యకారులకు 20 వేల ఆర్థిక సహాయం ప్రకటించి ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఆమె ధన్యవాదాలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో కోవూరు పంచాయతి రాజ్ ఎఇ శ్రీనివాసులు, తహసీల్దార్ నిర్మలానంద బాబా పెన్నాడెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాలరెడ్డి, ఎంపిపి పార్వతి, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు ఇంతా మల్లారెడ్డి, స్థానిక నాయకులు గాదిరాజు అశోక్, బాల రవి, పిచ్చుక మధు, తిరుమూరు అశోక్ రెడ్డి, నల్లపరెడ్డి సురేష్ రెడ్డి, జనసేన నాయకులు చప్పిడి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా సమస్యలకు ప్రజాదర్బార్

## ఎమ్మెల్యే బండారు

**రావులపాలెం ఏప్రిల్ 16 సూర్య న్యూస్:** రావులపాలెం క్యాంపు కార్యాలయంల వద్ద కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రజాదర్బార్ నిర్వహించారు. ఆకుల



రామకృష్ణ పాల్గొన్న ఈ ప్రజా దర్బార్ సందర్భంగా నియోజక వర్గంలోని పలు గ్రామాల నుండి ప్రజలు వినతులను ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ వినతులపై స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి ప్రజాదర్బార్ లో 292 వినతులు వచ్చాయని తెలిపారు. ప్రజా సమస్యలు పరిష్కారం కోసం వినతులను ఆయా శాఖ అధికారులకు పంపుతామని తెలిపారు.గత ప్రభుత్వంలో జగన్ పేదలను మోసం చేసి ఇచ్చిన ఇళ్ల పట్టాలపై అధికంగా వినతులు,పిర్యాదులు వస్తున్నాయని చెప్పారు.వాటిని త్వరలోనే పరిష్కరించి అర్హులకు ఇళ్ల పట్టాలు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.ప్రజా సమస్యలపై ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని ఎమ్మెల్యే సత్యానందరావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### నేడే ఎస్టీ వర్గీకరణకై...

## తుడుం దెబ్బ బహిరంగ సభ

**మహబూబాబాద్ ఏప్రిల్ 16 సూర్య న్యూస్:** తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఇల్లందులో గురువారం జరిగే ఎస్టీ వర్గీకరణ బహిరంగ సభకు ఆదివాసీ బిడ్డలు అధిక సంఖ్యలో



పాల్గొని విజయవంతం చేయాలని తుడుందెబ్బ మండల అధ్యక్షుడు అలెం కృష్ణ పిలుపు నిచ్చారు. బుధవారం సభకు సంబందిత వివరాలు గురించి తుడుందెబ్బ మండల అధ్యక్షులు అలెం కృష్ణ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే 30తెగలకు న్యాయం జరుగాలంటే ఎస్టీ తెగల వర్గీకరణ జరిగితేనే ఆదివాసీలు విద్యా,ఉద్యోగ, రాజకీయ పరంగా అభివృద్ధి సాదిస్తారని తెలిపారు. ఈ బహిరంగ సభకు ఆదివాసి ముఖ్య నాయకులు రాష్ట్ర మంత్రి సీతక్క,కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు తెల్లం వెంకట్రావు, జారే ఆదినారాయణ,పోదెం వీరయ్య,గుమ్మడి నరసయ్య, మందకృష్ణ మాదిగ ఇతర ఆదివాసి ముఖ్య నాయకత్వం పాల్గొంటుందని తెలిపారు.బయ్యారం మండలంలో అన్ని గ్రామాల ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి ఎస్టీ వర్గీకరణ కోసం నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. ఆదివాసి ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు, ఉద్యోగులు, విద్యార్థులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆదివాసిల పోరాట సమితి తుడుం దెబ్బ విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్,జిల్లా అధ్యక్షులు సువర్ణపాక వెంకటరత్నం, మండల ఉపాధ్యక్షులు బొల్లి మన్సూర్,జిల్లా ప్రచార కార్యదర్శి వజ్జా ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

### పూలే సినిమా విడుదలకు...

## సెన్సార్ అనుమతులు ఇవ్వాలి

### సామాజికవేత్త పెంటి శ్రీనివాసరావు

**ఎన్టీఆర్ బ్యూరో ఏప్రిల్16 సూర్య న్యూస్** పూలే సినిమా విడుదలకు వెంటనే సెన్సార్ అనుమతులు ఇవ్వాలని సామాజిక వేత్త పెంటి శ్రీనివాసరావు అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ



మేరకు ఆయన బుధవారం పత్రికా ప్రకటన విడుదల చేసారు.సినిమా సామాజిక దృక్పథంతో వాస్తవిక పరిణామాలను చరిత్ర ఆధారా లతో నేటి సమాజానికి కళ్లకు కట్టినట్టుగా చూపించాలనే ఒక మంచి ఉద్దేశంతో :బానిసత్వంకు వ్యతిరేకంగా పోరాడిన మానవతావాది జ్యోతిరావు పూలే జీవిత గాధను, సినిమాగా తయారుచేసిన దర్శకుడు అనంత్ మహదేవన్ రూపొందించి ఏప్రిల్ 11న విడుదలకు సిద్ధమైన నేపథ్యంలో, ఈ సినిమా బ్రాహ్మణ సమాజానికి వ్యతిరేకంగా తీశారనే ఫిర్యాదుల మేరకు సెన్సార్ బోర్డు సినిమా విడుదలకు నిరాకరించడం అన్యాయమని శ్రీనివాసరావు పేర్కొన్నారు.ఈ చిత్రాన్ని వెంటనే విడుదల చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సెన్సార్ బోర్డును ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### డిఆర్‌డిఏ ఆధ్వర్యంలో...

## చలివేంద్రం ఏర్పాటు

**సీతారామపురం ఏప్రిల్ 16 సూర్య న్యూస్** సీతారామపురం మండల సమైక్య డిఆర్డిఏ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఆర్టీసీ డిపో కి చెందిన స్థలంలో టిడిపి మాజీ కన్వీనర్ ముత్తంశెట్టి చెన్నకేశవులు, తహసిల్దార్ జి.కృష్ణారెడ్డి ల చేతుల మీదుగా



డిఆర్డిఏ వెలుగు ఎపిఎం వైనారూత్ చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సం దర్భంగా వారు మాట్లా డుతూ ఎండ తీవ్రతలు అధికమవు తున్న నేపథ్యంలో చుట్టుపక్కల గ్రామాల నుండి వివిధ కారణాలు పనుల చేత మండల కేంద్రానికి తరచూ వస్తుంటారని వారికి దాహార్తిని తీర్చేందుకు డిఆర్డిఏ వెలుగు ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. మండల ప్రభుత్వ కార్యాలయాలకు ప్రజలు చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు తమ సమస్యలపై వస్తూ ఉంటారని వారికి తమ వంతు సహాయంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రజల దాహార్తిని గుర్తుంచుకొని ఎండ తీవ్రత వల్ల ప్రజల దాహార్తిని తీర్చేందుకు డిఆర్డిఏ వెలుగు సిబ్బంది చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం ర్ పట్ల పలువురు డిఆర్డిఏ సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పిడుగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్సార్ఐటీలో ఎంబిఏ ఫెరెవెల్ డే

**ప్రొద్దుటూరు ఏప్రిల్ 16 సూర్య న్యూస్ :** రూరల్ పరిధిలో ని సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాలలో ఎంబిఏ ఫేర్వెల్ డే ఘనంగా నిర్వహించుకోవడము జరిగినది అని ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి పేర్కొన్నారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ నిజంగా ఇది మీ అందరికి ఒక మంచి శుభదినము మొదటి సంవత్సరము విద్యార్థులు రెండవ సంవత్సరము విద్యార్థులకు వీడ్కోలు సమావేశము నిర్వహించడము అభినందించదగ్గ విషయము అని అన్నారు.ఈ రెండు సంవత్సరాలలో మీరు నేర్చుకున్న విద్యను మీ జీవితములో ఎదగటానికి ఉపయోగించుకోవాలి అని,మీరు ఏ సంస్థలో పని చేసిన కూడా మీ జూనియర్లుకు సపోర్ట్ చేస్తూ మీరు సక్సెస్ సాధించాలని అని అన్నారు.ఎంబిఏ హెచ్.ఓ.డి డా.షబానాబి మాట్లాడుతూ మేనేజ్మెంట్,ప్రిన్సిపాల్ మరియు వైస్ ప్రిన్సిపాల్ సహా హెచ్.ఓ.డి ల సంపూర్ణ సహకారముతో నేను నా హెచ్.ఓ.డి బాధ్యతను నిర్వహించారు. అని చెప్పడానికి గర్వపడుతున్న అని అన్నారు.వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.వెంకటేశ్వర రెడ్డి,హెచ్.ఓ.డి లు మాట్లాడుతూ మీ భవిష్యత్తును మంచి నిర్ణయాలతో ఎంచుకొని సమాజానికి మీ తల్లితండ్రులకు



గౌరవము తెచ్చే విధంగా ఉండాలని అన్నారు.సీనియర్ విద్యార్థి మహిత మాట్లాడుతూ ఈ రెండు సంవత్సరాలలో చాల జ్ఞాపకాలను నింపుకొని అలాగే నాకు చక్కటి విద్యను అందించిన అధ్యాపకులకు,హెచ్.ఓ.డి కి కృతజ్ఞతలు తెలుపుకుంటూ ఈ కళాశాలను వదిలి వెళ్ళిపోతున్నందుకు బాధ అదే సమయములో ఎం.బి.ఏ అయ్యిపోయిందన్న ఆనందముతో వెళ్ళిపోతున్నాను అని అంది.మరో విద్యార్థి అజీజ్ మాట్లాడుతూ నేను థర్డ్ సెమిస్టర్ లో సబ్జెక్టు అర్ధము కాకా కొంచెము ఇబ్బందిగా వున్నా సమయములో మా




హెచ్.ఓ.డి ఎక్కువ శ్రద్ధ తీసుకొని నాకు పూర్తిగ సహకరించింది అని తెలిపాడు.చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్ రెడ్డి,కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి ఈ సందర్బంగా మీరందరు జీవితములో ఉన్నత స్థాయిలో స్థిరపడాలని ఫెరెవెల్ డే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరము విద్యార్థులు పాటలు మరియు నృత్యాలతో సీనియర్లకు వీడ్కోలు పలికారు.

సూర్య

గురువారం 17 ఏప్రిల్, 2025

## వివాహ వేడుకలో పాల్గొన్న...
# మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్

**పెనుకొండ/పరిగి ఏప్రిల్ 16 సూర్య న్యూస్** పరిగి మండలం గణపతి పల్లి గ్రామంలో వైసీపీ నాయకుడి కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజక వర్గ సమన్వయకర్త ఉషశ్రీ చరణ్, బుధవారం గణపతి పల్లి గ్రామం లో ఎల్లమ్మ దేవస్థానంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కురుబ యల్లప్ప కుమార్తె యామిని,ఈశ్వర్ ల వివాహ వేడుకల్లో పాల్గొని, వధూవరులను ఆశీర్వదించారు. మాజీ మంత్రి, శ్రీ సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, కే.వి ఉషశ్రీ చరణ్, ఆమెతోపాటు పరిగి మండల ప్రజా ప్రతినిధులు, మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు వివాహ వేడుకలో పాల్గొన్నారు.





## శ్రీ బాల త్రిపుర సుందరి దేవి అమ్మవారి సేవలో
# జూలకంటి బ్రహ్మన్న

**మాచర్ల ఏప్రిల్ 16 సూర్య న్యూస్ :** శ్రీ బాల త్రిపుర సుందరి దేవి అమ్మవారు మరియు శ్రీ త్రిపురాంతకేశ్వర స్వామి వారి సేవలో శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు. బుధవారం నాడు ప్రకాశం జిల్లా త్రిపురాంతకంలో కొలువుతీరిన శ్రీ బాల త్రిపుర సుందరి దేవి అమ్మవారు మరియు శ్రీ త్రిపురాంతకేశ్వర స్వామి వారిని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకుని, కుంకుమార్చన మరియు విశేష పూజలను నిర్వహించారు. అదే విధంగా వేద పండితులచే ఆశీర్వచనాలు తీసుకున్నారు. అనంతరం దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు స్వామి వార్ల చిత్రపటాన్ని బహుకరించి, తీర్థప్రసాదాలతో ఘనంగా సత్కరించారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే జూలకంటి సతీమణి శోభారాణి, తనయుడు, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు జూలకంటి గౌతమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# మానవత్వాన్ని చాటుకున్న- టీం మణికర్ణిక

**తల్లి తండ్రులను వదిలేయకండిలిగున్నాబత్తుల అనూష**

**వృద్ధునికి అండగా జగ్గంపేట ఎస్సై రఘునాథ రావు**

**ఆశ్రయాన్ని కల్పించిన సాధ్య హోమ్ ఆఫ్ హోప్ ఆదరణ ఆశ్రమం పెద్దాపురం**

**జగ్గంపేట ఏప్రిల్ 16 సూర్య న్యూస్:** జగ్గంపేటకు గ్రామానికి చెందిన పొన్నగంటి శివరామ కృష్ణ వయస్సు 79 అనే వృద్ధుడిని కన్న బిడ్డ పట్టించుకొకుండ తన భార్యకి ట్రాన్స్ఫర్ రావడంతో తండ్రికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఒంటరిగా వదిలి వెళ్లిపోవడం జరిగింది....అద్దె ఇంటి వారు ఇతని అనారోగ్య పరిస్థితి కారణంగా ఇళ్ళు కాలిచేయించేయడంతో దిక్కుతోచని స్థితిలో జగ్గంపేటలో శ్రీనివాస మొబైల్స్ దగ్గర అరుగు మీద తాళదాచుకునే వారు అసమీపంలో ఉన్న షాప్స్ వాళ్ళు అతనికి ఆహారాన్ని అందించే వారు ఎండకు వానకు 3 నెలలు రోడ్డు మీద ఉండే వాడు. మణికర్ణిక టీం సభ్యులు పెద్దాయన దగ్గరకి వెళ్ళి పరిస్థితి చూసి చెలించిపోయారు వెంటనే అతనికి ఆశ్రయాన్ని కల్పించాలి అని నిర్ణయించుకొని జగ్గంపేట ఎస్సై రఘునాథరావు గారి దృష్టికి సమస్యను తీసువెల్లి అయన సహకారంతో వృద్ధునికి నూతన దుస్తులు మరియు అవసమైన వస్తువులు కొని అతన్ని పరిశుభ్రంగా తయారు చేసి కాలుకి ఉన్న గాయానికి ప్రధమ చికిత్స చేసి పెద్దాపురం లో ఉన్న సాధ్య ఫౌండేషన్ ఆదారణ ఆశ్రమం వారితో మాట్లాడి అక్కడకి తీసువువెల్లి జాయిన్ చేయ్యడం జరిగింది. ఈ కార్యక్రంలో ఆధారణ ఆశ్రమం నిర్వహకులు చందు,మణికర్ణిక టీం అధ్యక్షులు గున్నాబత్తుల పూజా అనూష టీం సభ్యులు శ్రీను,మణికంఠ,రాజేష్,పాలూరి రమేష్,పీలా మణికంఠ,చిన్ని,రమేష్,గొల్లం సత్యనారాయణ పాల్గొన్నారు.



# అంబేద్కర్‌కి ఘోర అవమానం

**జగ్గంపేట/పత్తిపాడు ఏప్రిల్ 16సూర్య న్యూస్:** శంఖవరం మండలం శంఖవరం గ్రామం లో ప్రపంచ మేధావి రాజ్యాంగ సృష్టికర్త అయినటువంటి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జయంతి వేడుకలు జరుపూకున్న తర్వాత తెల్లవారు జామున విగ్రహానికి చెప్పులు దండ వేసి అవమానించడం జరిగింది వారు ఎంతటి వారైనా ఏ కులము వారైనా ఇటువంటి దుర్చర్యలకు పాల్పడిన వారిని ఈ విషయంలో అలసత్వం జరగకుండా ఫాస్ట్ కోర్టు ద్వారా లేదా దోషులను వెంటనే శిక్షించాలని రామవరం అంబేద్కర్ కాలనీ ఎన్ హెచ్ 16 రోడ్డు పక్కనగల రోడ్డుపై బైఠాయించి దళిత నాయకులు, బహుజన సమాజ్ పార్టీ జగ్గంపేట ఇన్చార్జి జుత్తుక నాగేశ్వరరావు గ్రామస్తులు యువకులు జై భీమ్ యూత్ సభ్యులు వచ్చిన ధర్నా నిర్వహించడం జరుగుతుంది దోషులను అరెస్ట్ చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు.




# కర్నూలు జిల్లాను అక్షరాస్యతలో అగ్రగామీగా నిలపాలి

**: డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ**

**కర్నూలు ఏప్రిల్ 16సూర్య న్యూస్ :** జిల్లాలోని నిరక్షరాస్యులు అందరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్ది కర్నూలు జిల్లా ను అక్షరాస్యతలో అగ్రగామిగా నిలపాలని డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ తెలిపారు. బుధవారం జిల్లా రెవెన్యూ అధికారి ఛాంబర్ లో వయోజన విద్య శాఖ ఆధ్వర్యంలో "ఉల్లాస్" కార్యక్రమం అమలుపై డిఆర్ఓ జిల్లా స్థాయి కన్వర్జెన్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ "ఉల్లాస్" కార్యక్రమం ద్వారా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకు చర్యలు చేపట్టాలన్నారు... గత ఏడాది "ఉల్లాస్" కార్యక్రమం మొదటి స్పెల్ లో 28 వేల 872 మందికి గాను 27 వేల 200 మంది ఎఫ్ఎల్ఎన్ఏ (ఫండమెంటల్ లిటరసీ అండ్ న్యూమరసి అసెస్మెంట్ టెస్ట్) కి హాజరయ్యారని అందులో 25 వేల 257 మంది సక్సెస్ అయ్యారన్నారు. అదే విధంగా ఈ ఏడాది 30, 005 మందికి అక్షరాస్యతను నేర్పించాలని లక్ష్యాన్ని నిర్దేశించారన్నారు. అర్బన్ లో 50 శాతం రూరల్ లో 50 శాతం మందిని గుర్తించాలని వారిని గుర్తించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ డిఆర్డిఎ, మెప్మా అధికారులను ఆదేశించారు.. ఉల్లాస్ కార్యక్రమం కింద ఏప్రిల్ 16 నుండి ఏప్రిల్ 24 వరకు 9 రోజులపాటు సర్వే మొదలుపెట్టి నిరక్షరాస్యులను గుర్తించాలన్నారు...అనంతరం వారిని గుర్తించిన తర్వాత మే 05 వ తేది నుండి సెప్టెంబర్ 18 వరకు టీచర్లతో క్లాస్ లు నిర్వహించి సెప్టెంబర్ 21 వ తేదీన ఎఫ్ఎల్ఎన్ఏ (ఫండమెంటల్ లిటరసీ అండ్ న్యూమరసి అసెస్మెంట్ టెస్ట్) నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.. ఇందుకోసం అంగన్ వాడి కేంద్రాలు, కమ్యూనిటీ సెంటర్లను సాయంత్రం రెండు గంటల పాటు అక్షరాస్యత కేంద్రాల కోసం వినియోగించాలన్నారు. వయోజన విద్య శాఖ డిడి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఉల్లాస్ కార్యక్రమం కింద స్వయం సహాయక బృందం (ఎస్.హెచ్.జి) సభ్యులు, వంటవారు, సహాయకులు, ప్రభుత్వ రాత్రి వాచ్మెన్, ప్రభుత్వ సహాయక పాఠశాలలు, అంగన్వాడీ సహాయకులు/ ఆయాలు మరియు ఎన్ఆర్ఈజీఎస్ కార్మికులలో క్రియాత్మక అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత మరియు డిజిటల్ అక్షరాస్యత సాధించడంపై దృష్టి సారించి ఈ కార్యక్రమం వినూత్నంగా అమలు చేయబడుతోందన్నారు. 2025-26లో జిల్లాలో మొత్తం 30,005 మందికి అక్షరాస్యతను నేర్పించాలని లక్ష్యంను నిర్దేశించడం జరిగిందన్నారు. అందుకు అనుగుణంగా లక్ష్యాన్ని చేరుకునేందుకు తగిన సహాయ సహకారాలను అన్ని శాఖల వారు అందించాలన్నారు. ఉల్లాస్ కార్యక్రమం మే 5వ తేదీ నుంచి సెప్టెంబర్ వరకు అక్షరాస్యత నేర్పించే కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమం ఐదు నెలల పాటు రోజుకు 2 గంటల పాటు అమలు అయ్యేలా రూపొందించబడిందన్నారు. ఉల్లాస్ కార్యక్రమాన్ని సజావుగా, విజయవంతంగా అమలు చేయాలని ఆయా శాఖల అధికారులను కోరారు. సమావేశంలో సమాచార శాఖ ఉప సంచాలకులు కె.జయమ్మ, జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్, డీఆర్డీఏ ఏపిడి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.





## విడవలూరు మండల సమన్వయ కమిటీగా
# దాసరి సంపూర్ణ



**విడవలూరు ఏప్రిల్ 16 సూర్య న్యూస్** మాజీ మంత్రివర్యులు నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్సిపి విడవలూరు మండలం సమన్వయ కమిటీగా ఏర్పడిన దాసరి సంపూర్ణ ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి పదవి ఇచ్చినటువంటి మాజీ మంత్రివర్యులు నల్లపురెడ్డి ప్రసవం కుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# తెలుగుదేశం పార్టి అంతర్గత కుమ్ములాట

**చౌడేపల్లి ఏప్రిల్ 16 సూర్య న్యూస్:** మండలం లోని తెలుగుదేశం పార్టీ లో అంతర్గతంగాఒకరి పైన ఒకరు బురద చల్లుకుంటున్నారనే వార్తలు వినిపిస్తున్న నేపత్యంలో బుదవారం బోయకొండలో భగ్గుమన్నాయి. బాధితుల కథనం ప్రకారం పాలఎరుకుల సంఘ సభ్యుడైన శివప్ప నాయుడు మాట్లాడుతూ బోయకొండలో వాటర్ ప్లాంట్ ప్రారంభానికి పుంగనూరు నియోజక వర్గ ఇంచార్జ్ చల్లా రామచంద్రా రెడ్డి పర్యటన నేపత్యం లో బ్యానర్లు వేసి మా ఇంటిముందు టపాకాయలు పేల్చామని,చల్లా బాబు వెళ్ళిన తర్వాత మేము వెళ్తుండగా దారి అడ్డగించి మా పైకి దాడిచేశారని,ఈ తతంగం అంతా చౌడేపల్లి తెలుగుదేశం పార్టి కార్యకర్తలైన సుబ్బు,గణ,బాలాజీ,సోము ,పుల్లాసు,మణి అనువారు నా పైన నా తమ్ముడు రామకృష్ణ పైన దాడిచేశారని,వారు చేస్తున్నటువంటి దందాలను అడ్డుకుంటున్నామని దాడిచేశారని శివప్ప నాయుడు వాపోయాడు. అంతే కాకుండా వారి నుండి మాకు ప్రాణహాణి కలదని. రామకృష్ణ తెలియజేశారు. కావున వెంటనే పార్టి అధిష్టానం ఈ దాడుల పై విచారణ చేసి క్రమశిక్షణా చర్యలు తీసుకొని న్యాయం చేయాలని వారు కోరారు.



## ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ను కలిసిన..
# మైలవరం ఎమ్మెల్యే



**ఎన్టీఆర్ బ్యూరో ఏప్రిల్16 సూర్య న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ ను మైలవరం శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు బుధవారం విజయవాడలో కలెక్టర్ వారి కార్యాలయంలో కలిశారు. మైలవరం నియోజక వర్గంలోని పలు సమస్యలను పరిష్కరిం చాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఆయా సమస్యల పరిష్కారానికి కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలోఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## వై కోట గ్రామంలో రాత్రి వర్షం కారణంగా అరటి మరియు మామిడి తోటల నష్టాన్ని
# పరిశీలించిన యువనేత ముక్కా సాయి వికాస్ రెడ్డి

**రైల్వే కోడూరు ఏప్రిల్ 16 సూర్య న్యూస్:** ఓబులవారిపల్లి మండలం వై కోట గ్రామ అరవరణ లో నిన్న రాత్రి అకాలంగా వాన మరియు గాలులు భీభత్సాన్ని సృష్టించాయి. ఈ నేపథ్యంలో గ్రామంలోని పలు అరటి తోటలు మరియు మామిడి తోటలు నేలకొరిగాయి చేతికి అంది వస్తుంది అనుకున్న కాపు నేలపాలు కావడంతో అరటి మరియు మామిడి రైతులకు భారీ నష్టం వాటిల్లింది ఈ విషయాన్ని తెలుసుకున్న కుడ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి తనయుడు యువనేత ముక్కా సాయి వికాస్ రెడ్డి స్వయంగా వెళ్లి నష్టాన్ని పరిశీలించారు రైతులతో మాట్లాడి వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు పంట నష్టం పట్ల అధికారులను అప్రమత్తం చేసి రైతులకు తగిన నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమం లో రైతులు అధికారులు ఎన్డీఏ కూటమి నాయుకులు పాల్కొన్నారు.



# హోంగార్డుల సంక్షేమం పై ప్రత్యేక దృష్టి

**సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ ఎం. మహేష్ కుమార్**

**కర్నూలు ఏప్రిల్ 16సూర్య న్యూస్ :** హోంగార్డుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి చర్యలు చేపట్టామని సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ ఎం. మహేష్ కుమార్ తెలిపారు.. ఈ సంధర్భంగా బుధవారం జిల్లా పోలీసు కార్యా లయంలోని హోం గార్డు ఆఫీసులో 8 జిల్లాల హోంగార్డు ఇంచార్జ్ పోలీసు అధి కారులతో కమాండెంట్ ఎం. మహేష్ కుమార్ గారు సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ మాట్లాడుతూ హోంగార్డుల సంక్షేమం పై తీసుకోవలసిన చర్యల గురించి ఆరా తీసి, అడిగి తెలుసుకున్నారు. అందరి ఒకే విధమైన నిబంధనలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మృతి చెందిన కుటుంబాల పిల్లలకు కారుణ్యనియమాకాల ఉద్యోగాలు , ఎక్స్ గ్రేషియా గురించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ముఖ్యంగా హోం గార్డ్స్ ఇంచార్జ్ లు మరియు ఆర్ ఐలు, హోం గార్డ్స్ అందరూ వారి యొక్క విధులు సక్రమంగా నిర్వహించాలన్నారు. హోంగార్డులు క్రమశిక్షణతో ఉండే విధంగా మరియు దుర అలవాట్లకు లోను కాకుండా వారిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని , సత్ప్రవర్తన తో పోలీస్ శాఖ కి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పెండింగ్ లేకుండా అన్ని పనులు సక్రమంగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎఆర్ కృష్ణ మోహన్, అడిషనల్ ఎస్పీ ఇంటెలిజెన్స్ ఆర్. రాఘవేంద్ర , హోంగార్డ్స్ డిఎస్పీలు %ఖ. ఎ. ఎ. ూ. ఎ%.ప్రసాద్, %ఖజీవీ% చిరంజీవి, భాస్కరరావు, ఆర్ ఐ జావేద్, హోం గార్డ్స్ ఆర్ ఐలు సోమశేఖర్ నాయక్, పోతలరాజు తదితరులు పాల్గొన్నారు.





# ఛార్జ్ షీట్ బనాయించడం అప్రజా స్వామికం

**ప్రతిపక్షాలను నిర్వీర్యం చేయడమే బిజెపి లక్ష్యం...కేసులన్నీ బీజేపీ కల్పితాలు- కాంగ్రెస్**

**నెల్లూరు ఏప్రిల్ 16 సూర్య న్యూస్** రాహుల్, సోనియా పై బనాయించిన అక్రమ కేసులు, ఛార్జ్ సీటు వెంటనే ఎత్తివేయాలని నెల్లూరు సిటీ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కే సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ శ్రేణులు చార్జి సీటుకు,వ్యతిరేకంగా, అంబేద్కర్ బొమ్మ వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం రోడ్డు దిగ్బంధం చేశారు. స్వాతంత్ర ఉద్యమంలో అందర్నీ భాగస్వాములు చేసేందుకు నేషనల్ హెరాల్డ్ పత్రిక ప్రారంభించిన జవహర్లాల్ నెహ్రూ పటేల్ గాంధీజీ, కాంగ్రెస్ కుటుంబాలు ఏర్పాటు చేస్తే, ఆ పత్రిక కుంటుపడే విధంగా కుట్రలు చేసి దాని ఆస్తులను 13 సంవత్సరాల తర్వాత ఈ డి అటాచ్మెంట్ చేస్తానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని సంజయ్ అన్నారు. బిజెపి పార్టీ ప్రశ్నించిన ప్రతిపక్ష పార్టీలను నిర్వీర్యం చేయడం ,నాయకుల ను బ్లాక్ మెయిల్ చేస్తూ లొంగకపోతే కేసులు పెట్టడం ఈ పదేళ్లలో సర్వసాధారణమైందని, నకిలీ ప్రజాస్వామ్యం, మత తత్వ దేశంగా చేసేందుకు కుట్రలు పన్నుతున్నదని , చాలా పత్రికలు మీడియా ల పై అక్రమ కేసులు బనాయిస్తుందని, ముఖ్యంగా ప్రతిపక్ష నాయకులు పై నిరాధార ఆరోపణలు చేసి వ్యక్తి హననం తో పాటు, వ్యక్తిగత ,పార్టీ ప్రతిష్టలను దిగజార్చే విధంగా మోడీ సారథ్యంలో ప్రభుత్వం నడిపిస్తున్నారని, దేశంలో అసహనం,మతవిభజన ,నిరుద్యోగం, వక్ఫ్ బిల్లు , ట్రంప్ టారిఫ్ దారి మళ్లించేందుకు నకిలీ జాతి వాదాన్ని ప్రజలపై రుద్దుతున్నారని సంజయ్ ఆరోపించారు. ఆర్థిక తుఫాను రాబోతుందని రాహుల్ గాంధీ ప్రశ్నిస్తే వారిపై కేసులు విధించారని, వారిపై ఉన్న కేసులు ఎత్తివేయాలని కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు కార్యక్రమంలో సిటీ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఇర్ఫాన్, సిటీ నాయకులు అల్లావుద్దీన్, రూరల్ ఇంచార్జ్ మల్లికార్జున్ రెడ్డి, సుధీర్, ధనుంజయ్, ఓబీసీ నాయకులు గణేష్, రాజశేఖర్ రెడ్డి, సేవాదళ్ సుజాత తదితరులు పాల్గొన్నారు.





# బ్రోకర్ల సంస్థగా మారిన ప్రవేట్ ఫైనాన్స్ సంస్థలు

**రుణ గ్రహీతలపై రౌడీయిజం**

**తాడు బొంగరం లేని ఏజెంట్లు ఫోన్లో నానా దుర్భాషలాడుతున్న**

**చౌడేపల్లి ఏప్రిల్ 16 సూర్య న్యూస్ :** శ్రీ రామ్ ఫైనాన్స్ సంస్థ, చోలమండలం,ఇండస్ ల్యాండ్ బ్యాంకు, మొబిక్విక్ లు ఓ పేరు ఉన్న సంస్థలు.వాటికంటూ ఓ గుర్తింపు ఒక గౌరవం ఉంది. కానీ దానికి మచ్చ తెచ్చే విధంగా చిత్తూరు జిల్లా లో గల కొందరు బ్రాంచ్ మేనేజర్లు,వాళ్ళ కింద పనిచేసే ఏజెంట్లు ప్రవర్తిస్తున్నారు. రుణ గ్రహీతలపై ఇష్టారాజ్యంగా బూతులు తిడుతూ,వారికి హామీ ఇచ్చిన వ్యక్తులు ఇళ్ళకెళ్ళి అల్లరి చేయడం వంటి బజారు పనులు చేస్తున్నారు. ఆర్.బి.ఐ ఇటువంటి వాటిపై స్పష్ట మైన కఠినమైన నిర్ణయాలు తీసుకున్న విషయం వీరికి తెలియనట్లుంది. ఇటువంటి వ్యవహారాల పై నేరుగా ఆర్బిఐ కి ఫిర్యాదు చేస్తే ఏకంగా శ్రీ రామ్ ఫైనాన్స్ లైసెన్స్, చోలమండలం, ఇండస్ ల్యాండ్ బ్యాంకు, మొబిక్విక్ లు క్యాన్సిల్ అయిపోతుందన్న విషయం తెలియదు. ఎందుకంటే తాడు బొంగరం లేని రోడ్లమీద తిరిగే బ్రోకర్ నా కొడుకులు ఏజెంట్లుగా పెట్టుకొని ఇష్టారాజ్యంగా బ్రాంచ్ మేనేజర్లు, ఫోన్లు చేయిస్తూ అమ్మాయిల ద్వారా హనిట్రాప్ చేస్తున్నారు.వారు వ్యవహరిస్తు న్నట్లుగా పలు ఫిర్యాదులు వస్తున్నాయి. బుదవారం ఉదయం ఓ రుణ దాతకు ఒక నెంబర్ నుంచి నాయుడు అనే ఎగ్జిక్యూటివ్ ఫోన్ చేసి నానా దుర్భాషలాడినట్లుగా తెలిసింది.అంతే కాకుండా ఒక రుణదాతకు రమ్య అనే పేరుతో ఫోన్ చేసి లవర్ నంటూ మొబిక్విక్ ద్వారా మాట్లాడినట్లు, అలాగే ఇంకో రుణదాత వాళ్ళ ఇంట్లో నెంబర్ తీసుకొని చోలమండలం అంటూ అసభ్యంగా మాట్లాడినట్లు తెలిసింది, దీనికి సంబంధించిన రికార్డ్ ఎవిడెన్స్ కూడా ఉంది. బ్రాంచ్ మేనేజర్ దగ్గరుండి ఈ బజారు కుర్రోడు తోటి ఫోన్ చేయించి ఇష్ట రాజ్యాంగ బూతులు మాట్లాడించాడు. దీనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి సంబంధిత రుణ గ్రహీత సిద్ధపడుతున్నాడు. రుణ గ్రహీత తన రుణాన్ని చెల్లించని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకునే హక్కు సంబంధిత ఫైనాన్స్ సంస్థ ఉంది. అంతకుమించి దౌర్జన్యాలకు, బ్రాంచ్ కి సంబంధించి సంబంధిత బ్రాంచ్ మేనేజర్లు పక్క లోఫర్ నా కొడుకుని పలువురు రుణ గ్రహీతలు చెబుతున్నారు. వాడి దగ్గర ఉన్న ఎగ్జిక్యూటివ్ లు కూడా లోఫర్లేనని పేర్కొంటున్నారు.రుణ గ్రహీతకు సంబంధించిన గ్యారెంటీర్లకు ఇళ్లకు వెళ్లి నానా యాగి చేస్తున్నట్లుగా ఫిర్యాదులు వస్తు న్నాయి. వీరుపై చట్టపైన చర్యలు అనగా సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం, సంస్థకు లీగల్ ప్రొసీడింగ్స్ కి పలువురు రుణ దాతలు సిద్ధపడుతున్నారు. ఇటువంటి లోఫర్ నా కొడుకులను సంస్థలు జాయిన్ చేసుకోవడం శ్రీ రామ్ ఫైనాన్స్ సంస్థ, చోలమండలం, ఇండస్ ల్యాండ్ బ్యాంకు, మొబిక్విక్ యాజమాన్యానికి తగదని పలువురు చెబుతున్నారు.అంతే కాకుండా ప్రక్కింటి వాళ్ళ వద్ద ఫోన్లు చేయించడం, ఇంటివద్ద బ్యానర్లు వేయించడం వంటి కార్యక్రమాలు చేయిస్తున్నారు. ఇప్పటికైనా ఇక్కడ వాస్తవ పరిస్థితులను గ్రహించి రుణ గ్రహీతలు రుణాన్ని ఎగవేసే పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తప్ప ఇటువంటి చౌకబారు, నీతిమాలిన పనులకు దిగరాదని రుణ గ్రహీతలు కోరుతున్నారు.

**ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించిన**

# శాసనసభ్యులు రోషన్ కుమార్





**చింతలపూడి ఏప్రిల్ 16 సూర్య న్యూస్** లింగపాలెం మండల కార్యాలయం లో శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ ఆధ్వర్యంలో సంబంధిత శాఖలా అధికారుల సమక్షంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మండల వ్యాప్తంగా ప్రజలు వారి సమస్యలు చెప్పుకోవాలి అని అర్జీలు తీసుకొని వచ్చి ఎమ్మెల్యే కి అందించారు. వాటిలో కొన్ని సమస్యలను సత్వరమే పరిష్కరించారు. మిగిలిన అర్జీలను సంబంధిత అధికారులకు అందించి సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మళ్ళీ గ్రీవెన్స్ జరిగే నాటికీ పరిష్కారం చూపాలి అని అధికారులకు సూచనలు ఇచ్చారు.నా సొంత మండలానికి ఇప్పటికి వరకు సీసీ రోడ్ల నిర్మాణానికి 6 కోట్ల రూపాయలు కు పైగా మంజూరు చేయించాను. ఇంకా ఈ మండలాభివృద్ధికి నా తోడ్పాటు అందిస్తాను అధికారులు అందరూ స్థానిక కూటమి నాయకులతో కలసి పని చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమం లో మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, అన్నీ శాఖల అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**రహదారుల అభివృద్ధికి కేంద్రం నుంచి**

# నిధులు రాబడతా

**ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి**

**ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తో కలిసి అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎంపీ మహేష్ కుమార్**



**ఏలూరు ఏప్రిల్ 16 సూర్య న్యూస్.** నియోజకవర్గం పరిధిలోని రహదారుల అభివృద్ధికి అవసరమైన నిధులు కేంద్రం నుంచి రాబడతానని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. దెందులూరు మండలం సోమవరప్పాడులో రూ.74 లక్షలతో నిర్మించిన బీటీ రోడ్డు, సిమెంటు రోడ్డును, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తో కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ బుధవారం ప్రారంభించారు. అంతకు ముందు సోమవరప్పాడు ప్రధాన కూడలి వద్ద మాజీ ముఖ్యమంత్రి, దివంగత నందమూరి తారకరామారావు విగ్రహానికి ఎంపీ మహేష్ కుమార్, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. తమ గ్రామంలో రహదారి అభివృద్ధికి కృషి చేసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కు సోమవారప్పాడు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఎంపీ మహేష్ కుమార్, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పై పూలవర్షం కురిపించి తమ అభిమానం చాటుకున్నారు. అనంతరం పెదవేగి మండలం గోపన్నపాలెం నుండి రామసింగవరం వరకు రూ.3 కోట్లతో నిర్మిస్తున్న రహదారి అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తో కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శంకుస్థాపన శిలాఫలకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ మహేష్ కుమార్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ దెందులూరు నియోజకవర్గం పరిధిలోని సమస్యలను తాను, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి అంటేనే ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అని, ప్రజలకు తన వంతు సేవలు అందిస్తున్నారని ఎంపీ పేర్కొన్నారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం రహదారుల అభివృద్ధిని విస్మరించడంతో ఐదేళ్లపాటు ప్రజలు నరకం చవి చూశారని ఎంపీ తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రహదారుల అభివృద్ధిపై దృష్టి పెట్టిందని, ఫలితంగానే పల్లెల నుంచి పట్టణాల వరకు రహదారులు నూతన శోభను సంతరించుకుంటున్నాయని ఎంపీ వెల్లడించారు. మిగిలిన రహదారులను కూడా రానున్న రోజుల్లో అభివృద్ధి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ సోమవరప్పాడు రహదారిని రూ.74 లక్షలతో అభివృద్ధి చేయటం జరిగిందని, అలాగే గోపన్నపాలెం నుంచి రామసింగవరం వరకు రూ.3 కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఎంపీ మహేష్ కుమార్ సహకారంతో దెందులూరు నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రభాకర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గారపాటి రామసీత, నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్ పై చర్యలు తీసుకోండి

**గుంతకల్లు ఏప్రిల్ 16 సూర్య న్యూస్ :** మండలం లోని ప్రజలకు ఇంటింటికి రేషన్ బియ్యం ఎం.డి.యు వాహనాల ద్వారా సరఫరా చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్ పై చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం అమరావతిలో పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కి ధర్మ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.వీరాంజనేయులు ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతపురం జిల్లా గుంతకల్లు మండలం నెలగొండ గ్రామంలో పేద ప్రజలకు ఇంటింటికి రేషన్ బియ్యం ఎం.డి.యు వాహనాల ద్వారా పంపిణీ చేయాలని నవంబర్ నెల 2024వ సంవత్సరం నుండి ఇప్పటి వరకు మండల, జిల్లా స్థాయి రెవెన్యూ అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ సమస్యను పరిష్కారం చేస్తామని కూడా చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. గుంతకల్లు మండలంలో పనిచేస్తున్న సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్ సుబ్బలక్ష్మి రేషన్



బియ్యం సరఫరా చేసే విషయంలో తనిఖీలు చేయకుండా ఎలాంటి చర్యలు తీసుకోకుండా తీవ్ర నిర్లక్ష్యంగా ఉన్నారు. సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్ పైన చర్యలు తీసుకొని వారిని సస్పెండ్ చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కి విన్నవించడం జరిగినది.అయినప్పటికీ జిల్లా స్థాయి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు, దీనివల్ల పేద ప్రజలు వృద్ధులు వికలాంగులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కావున ఇప్పటికైనా తమరు ప్రత్యేక చొరవ తీసుకొని ప్రజలందరికీ ఎం.డి.యు వాహనాల ద్వారా ఇంటింటికి రేషన్ బియ్యం పంపిణీ చేసే విధంగా అనంతపురం జిల్లా అధికారులను ఆదేశించి ఇందుకు నిర్లక్ష్యం వహించినటువంటి గుంతకల్లు మండలం సివిల్ సప్లై అధికారుల పైన కఠిన చర్యలు తీసుకోవాలని విన్నవించడం జరిగింది.ఈ విషయంపై మంత్రి సానుకూలంగా స్పందించడమైనదని వీరాంజనేయులు తెలియజేశారు.

## వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన చల్లా బాబు

**చౌడేపల్లి ఏప్రిల్ 16 సూర్య న్యూస్ :** మండలం లోని దిగువపల్లి గ్రామములో ప్రముఖ శక్తి క్షేత్రంగా విరాజిల్లుతున్న, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ బోయకొండ గంగమ్మ





దేవస్థానము నందు బుధవారము పుంగనూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జి చల్లా రామచంద్ర రెడ్డి చే శ్రీ రణభేరి గంగమ్మ దేవస్థానము వద్ద గల రాజగోపురము నందు సౌమిని రెడ్డి,విజయవాడ వారు విరాళముగా ఇచ్చిన సుమారు 6.50 లక్షల విలువ గల వాటర్ ప్లాంట్ ను ప్రారంభించడము జరిగినది.వీరికి దేవస్థాన ఉప కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి జే.ఏకాంబరం అమ్మవారి దర్శన భాగ్యము కలుగజేసి,తీర్థ ప్రసాదములు అందజేసినారు.ఈ కార్యక్రమము నందు చౌడేపల్లి మండల తెలుగుదేశం అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి (చిట్టి), పతిరాజు మరియు తెలుగుదేశం నాయకులు,దేవస్థాన అర్చకులు,సిబ్బంది పాల్గొన్నారు.

**మెగా జాబ్ మేళా ను నిర్వహించిన**

# డిగ్రీ కళాశాల యాజమాన్యం

**చింతలపూడి ఏప్రిల్ 16 సూర్య న్యూస్** పట్టణం లో డిగ్రీ కాలేజీ లో కళాశాల యాజమాన్యం, శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా ప్రారంభించారు.ఈ





జాబ్ మేళా కు నిరుద్యోగ యువత కు అవకాశం కల్పించడానికి సుమారు 11 కంపెనీ సీఈఓ లు హాజరైనారు. నిరుద్యోగ యువత సుమారు 400 మంది కి పైగా హాజరైనారు, కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడు తూ నిరుద్యోగ యువత అందరికి ఇంటర్వ్యూ లు నిర్వహించి అర్హులైన అందరికి సుమారు 200 మందికి ఉద్యోగ కల్పనా దిశగా ముందుకెళ్తున్నామని ఈరోజు ఇంతమంది ఇక్కడకు రావడానికి ముఖ్య కారకులు శాసన సభ్యులు రోషన్ కుమార్ సహకారం ఎంతగానో ఉందని అన్నారు.శాసన సభ్యులు మాట్లాడుతూ ఇంతకుముందు తన ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించి 42 మందికి జాబ్ లెటర్స్ ఇచ్చామని, ముఖ్యమంత్రి చేపట్టిన పి 4 కార్యక్రమం లక్ష్యాదిశగా ముందుకెళ్తున్నామని తెలియజేసారు. సెలెక్ట్ అయినా వారికీ జాబ్ లెటర్స్ అందించారు, అనంతరం కాలేజీ యాజమాన్యం శాసన సభ్యుల వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది కూటమి నాయకులు పాల్గొన్నారు.

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి చెప్పులు దండ వేసిన**

# వాళ్లను కఠినంగా శిక్షించాలి

**మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొంగు సందీప్ రాజ్**



**కాకినాడ బ్యూరో/ ప్రత్తిపాడు/ ఏప్రిల్ 16సూర్య న్యూస్** ప్రత్తిపాడు నియోజక వర్గం శంఖవరం మండలం శంఖవరం లో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి చెప్పులు దండ వేసినటువంటి వారు ఎంతటి వారైనా,ఏ పార్టీకి సంబంధించిన, ఏ కులానికి సంబంధించిన వారైనప్పటికీ దోషులను కఠినంగా శిక్షించాలని వారిని ప్రోత్సహించిన వారిని కూడా తక్షణమే అరెస్టు చేయాలని మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొంగు సందీప్ రాజ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేసారు.ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండ పోలీసులు ప్రభుత్వ యంత్రాంగం దీనిపై తక్షణమే అక్కడ సిసి ఫుటేజ్ ను పరిశీలించి దోషాల్ని కఠినంగా శిక్షించాలన్నారు. అప్పటివరకు దళితులు, అంబేద్కర్ అభిమానులు, శాంతియుతంగా తమ నిరసన తెలియజేయాలని పేర్కొన్నారు.

## జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

**జగ్గంపేట ఏప్రిల్ 16 సూర్య న్యూస్:** క్రీడలపై ఉన్న మక్కువతో యువతను ప్రోత్సహిస్తూ వారిలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు కల్లేపల్లి రాజేష్ కృషి చేస్తున్నారని కూడా చైర్మన్ తుమ్మల బాబు అన్నారు.బుధవారం కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామంలో కల్లేపల్లి రాజేష్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూడా చైర్మన్ తుమ్మల బాబు, జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్, జగ్గంపేట సీఐ వై ఆర్ కే శ్రీనివాస్, ఎస్సై రఘునాథరావు జన్నల శంకర్, పసుపులేటి పవన్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విదేశాల్లో స్థిరపడి పుట్టిన ఊరు పై మమకారంతో ఎన్నారై కల్లేపల్లి రాజేష్ ఎన్నో లక్షల






రూపాయలను ఖర్చు పెట్టి చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు.అనంతరం సీనియర్ క్రికెట్ ప్లేయర్లను, గ్రామానికి చెందిన ప్రముఖులను ముఖ్య అతిథులను సాలువాల్తో సత్కరించి మేమెంటోళ్లు అందజేశారు.ప్రారంభ మ్యాచ్లో కట్టమూరు మర్రిపాక జట్లు తలపడగా తుమ్మలపల్లి రమేష్ టాస్ వేసి పోటీలు ప్రారంభించారు.ఈ పోటీలలో జిల్లా వ్యాప్తంగా 40 టీంలు పాల్గొనేందుకు ఆసక్తి చూపించారు. నాకౌట్ పద్ధతిలో జరిగే ఈ పోటీల్లో గెలుపొందిన జట్టుకు 55,555, రెండవ స్థానంలో నిలిచిన జట్టుకు 33,333 మరియు మెమొంటో అందించడం జరుగుతుందని తెలిపారు.అదేవిధంగా ప్రతి మ్యాచ్లో ఉత్తమ ప్రతిభ కనపర్చిన క్రీడాకారులకు షీల్డ్ తో పాటు నగదు బహుమతి అందించడం జరుగుతుందన్నారు.దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రతి జట్టుకు ప్రోత్సాహక బహుమతి 2000 రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. క్రీడాకారులకు ప్రతిరోజు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు.

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డుల పంపిణీ


**సి బెళగల్ ఏప్రిల్ 16 సూర్య న్యూస్** మండలంలోని స్థానిక ఎన్టీఆర్ పార్కులో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశంలో కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ముఖ్యఅతిథిగా హాజరయ్యి మండలంలో గల తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డులను కార్యకర్తలకు పంపిణీ




చేశారు. ఈ సభ్యత్వం ద్వారా తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందని ప్రమాదంలో చనిపోయిన కుటుంబానికి సభ్యత్వం నమోదు చేసుకున్న వ్యక్తికి ఐదు లక్షల రూపాయల బీమా ఉంటుందని తెలియజేశారు . ఈ పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల సీనియర్ నాయకులు , పోలకల్ తిమ్మప్ప, ఎంపిటిసి ఈరన్న గౌడ్, బాలాజీ వెంకటేష్, మాజీ జెడ్పిటిసి చంద్రశేఖర్, అమర్నాథ్, ధనుంజయ, భీమన్న, జిక్రియ భాష, గౌస్, చికెన్ ఈరన్న, మారం దొడ్డి పెద్ద సోమన్న, సంఘాల అనుమంతు, కంపాడు యాకోబు, ఈర్లదిన్నె శ్రీనివాసులు, తిమ్మం దొడ్డి సూరి తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండలంలో సర్వసభ్య సమావేశం

**సి.బెళగల్ ఏప్రిల్ 16 సూర్య న్యూస్** మండలంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఎంపీపీ బొంతల మునెప్ప ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కోడుమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరికి మండల టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు సమావేశానికి మండల స్థాయి అధికారులు హాజరయ్యారు. మండల వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్ మాట్లాడుతూ మండలంలో రైతు రిజిస్ట్రీ కార్యక్రమం రైతు సేవ కేంద్రాలలో జరుగుతుంది. ప్రతి రైతు రైతు రిజిస్ట్రీ నెంబర్ను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఈ 11 అంకెల నెంబర్ ద్వారానే ప్రభుత్వం మంజూరు చేసే పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, సబ్సిడీ మొదలగు పథకాలు పొందాలంటే రిజిస్ట్రీ తప్పనిసరిగా చేసుకోవాలని తెలియజేశారు. రైతులు యాంత్రికరణ పనిముట్ల కొరకు నమోదు చేసుకుంటే ప్రభుత్వము 50% సబ్సిడీస్తుందని తెలిపారు. అనంతరం మండల తహసిల్దార్ పురుషోత్తముడు మాట్లాడుతూ మండల ప్రజలు ఆన్లైన్ నమోదు, సబ్ డివిజన్, సర్వే, కాస్ట్, ఇన్కము, మొదలగు ధ్రువీకరణ పత్రాలను కావాలంటే ఆన్లైన్లో అప్లై చేసుకుంటే వెంటనే మంజూరు చేస్తున్నామని ఎమ్మార్వో పురుషోత్తముడు తెలిపారు. హౌసింగ్ ఏఈ సుమంత్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము మంజూరు చేసే గృహం కావాలంటే గ్రామ సచివాలయాలలో కల ఇంజనీరింగ్ అసిస్టెంట్లను సంప్రదిస్తే వారికి మీయొక్క ఆధార్ కార్డులు రేషన్ కార్డులు





కాస్ట్ ఇన్కమ్ సర్టిఫికెట్లు పొజిషన్ సర్టిఫికెట్లతో సంప్రదిస్తే ఆన్లైన్లో నమోదు చేస్తామని గృహ లబ్ధిదారులకు తెలియజేశారు. మండల విద్యాధికారిని జ్యోతి మాట్లాడుతూ గత సంవత్సరంలో అక్షరాస్యత శాతం కేవలం 38 శాతమే ఉందని ఈ సంవత్సరంలో అక్షరాస్యత రేటును పెంచాలని కృషి చేస్తున్నామని, అంతేకాకుండా ఎక్కడైతే అప్పర్ ప్రైమరీ పాఠశాలలు ఉన్నాయో ఆ గ్రామాలలో ఉన్నత పాఠశాలలు కావాలని ప్రభుత్వానికి సిఫారసు చేశామని తెలియజేశారు. ఏపీఓ రామన్న మాట్లాడుతూ గత సంవత్సరానికి నాలుగు లక్షల పని దినాలు ఉండగా మా సిబ్బంది 4,32,000 పని దినాలను పూర్తి చేశారని, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా మినీ గోకులాలు, నీటితొట్లు, ఇంకుడు గుంతలు ఉన్నాయని తెలియజేశారు. విద్యుత్ శాఖ ఏయి సుకుమార్ మాట్లాడుతూ గ్రామాలలో ఏదైనా కరెంటు సమస్యలు ఉంటే, కరెంటు స్తంభాలు పడిపోయే స్థితిలో ఉంటే మాకు తెలియజేసే ఆ సిబ్బంది ద్వారా కొత్త కరెంటు స్తంభాలను వేస్తామని తెలిపారు. చివరిగా కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ సర్వసభ సమావేశానికి వైద్యశాఖ సిబ్బంది హాజరు కాకపోవడంతో డాక్టర్లపై ఎందుకు హాజరు కాలేదో వివరణ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశాడు. అనంతరం మండల ప్రజలను ఉద్దేశించి ప్రతి అధికారి ప్రజలను ఆఫీసుల చుట్టూ తిప్పుకోకుండా రైతుల పనులను వెంటనే చేయాలని అధికారులకు సూచించారు. ఈ సర్వసభ్య సమావేశంలో మండల స్థాయి అధికారులు ఎంపీడీవో రానేమ్మ, ఎమ్మార్వో పురుషోత్తముడు, ఎంఈఓలు జ్యోతి ఆదం భాష, మండల వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్, పశు వైద్యాధికారి ప్రవీణ్ కుమార్, కరెంటు ఏఈ సుకుమార్, హౌసింగ్ ఎఇ సుమంత్, ఏపీఎం రమేష్, ఏపీవో రామన్న, పంచాయతీ రాజ్ ఏఈ ప్రకాష్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గోనే నాయక్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు సుజాత మల్లేశ్వరి , వివిధ గ్రామాల నుండి సర్పంచులు ఎంపిటిసిలు తదితరులు పాల్గొని సర్వసభ్య సమావేశం విజయవంతంగా పూర్తి చేశారు.

### ఘనంగా కందుకూరి వీరేశలింగం పంతులు

# జయంతి వేడుకలు

**ఆళ్లగడ్డ ఏప్రిల్ 16 సూర్య న్యూస్:** తెలుగుజాతి గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి నవయుగ వైద్యాలియుకుడు సంఘసంస్కర్త కీర్తిశేషులు కందుకూరి వీరేశలింగం పంతులు గారి



జయంతి పురస్కరించుకొని అపుస్మ ఆళ్లగడ్డ నియోజకవర్గం ఈనాటి ఆధ్వర్యంలో అపుస్మ ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ భాష ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని పడకండ్ల లో కె పి జి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థి బృందంతో కలిసి కందుకూరి వీరేశలింగం పంతులు గారి చిత్రపటం నాకు పూలమాల అర్పించి వందనం వందనం కందుకూరి వీరేశలింగం గారికి వందనం అంటూ నినాదాలతో ఘనమైన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా అపుస్మ ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ భాష గారు మాట్లాడుతూ కందుకూరి వీరేశలింగం పంతులుగారు తెలుగుజాతి కోసం నాడు సమాజంలోని సాంఘిక దురాచారాలను ప్రతిఘటించిన గొప్ప సంఘసంస్కర్త సాహితీ రంగంలో మహోన్నత స్థాయికి కృషి చేశాడు వితంతువుల పునర్వివాహానికి ఉద్యమాలు చేపట్టి ఆచరణలో చేసి మార్గదర్శియాడు మహిళల విద్యాభివృద్ధికి కృషిచేసి బాలికల కోసం పాఠశాలలను స్థాపించారు నాడు సమాజంలో మహిళ సాధికారతకు స్ఫూర్తిదాతగా నిలిచాడు తెలుగు జాతికి నవయుగ వైద్యాలుకుడిగా నవీన సమాజానికి బాటలు వేసిన గొప్ప సంస్కర్త వీరి జీవిత చరిత్ర ఆదర్శాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

### పోషకాహార పక్షోత్సవాలలో పాల్గొన్న

# ఎమ్మెల్యే తాతయ్య

**జగ్గయ్యపేట ఏప్రిల్16 సూర్య న్యూస్ :** పెనుగంచిప్రోలు ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం జరిగిన పోషకాహార పక్షోత్సవాలు కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం



రాజగోపాల్ (తాతయ్య) ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.వెయ్యి రోజుల సంరక్షణలో గర్భవతులు, బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తలు, గర్భిణీగా ఉన్నప్పుడు కుటుంబ సభ్యుల సహకారం మరియు బిడ్డ పుట్టిన తర్వాత తల్లిపాలు మాత్రమే తాగించడం లాంటి విషయాలలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు.పిల్లలకు ఫాస్ట్ ఫుడ్స్ లాంటివి అందించకూడదని అలాగే భోజనం పెట్టేటప్పుడు పిల్లలకు సెల్ ఫోన్లు ఇవ్వద్దని ఎమ్మెల్యే సూచించారు.తదుపరి గర్భవతులకు సీమంతం, ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాలలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వాసు, సిడిపిఓ లక్ష్మీ భార్గవి,ఏసిడిపిఓ నాగమణి, ఎమ్మార్వో శాంతి లక్ష్మి,ఎండిఓ శ్రీను, సూపర్వైజర్స్ ఉషారాణి,షేక్ బేబీ,జాన్,రజిని,జ్వాల మరియు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రసాయన శీతల పానీయాలు వాడొద్దు

ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేంద్ర బాబు

**ఎన్టీఆర్ బ్యూరో ఏప్రిల్16 సూర్య న్యూస్ :** శీతల పానీయాలు, కోకో కోలా, కూల్ డ్రింక్ లను నిలువరించి, పండ్ల రసాలు, కొబ్బరిబోండాలు, వ్యవసాయ ఉత్పత్తులను ప్రచారం



చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుచూరి రాజేంద్ర బాబు డిమాండ్ చేశారు. ఎఐవైఎఫ్ విజయవాడ నగర సమితి ఆధ్వర్యంలో లెనిన్ సెంటర్లో బుధవారం కూల్ డ్రింక్స్ క్రింద పోసి, కొబ్బరి బొండాలు, బత్తాయి, పుచ్చకాయ, లాంటి పండ్లను భుజాలమీద పెట్టుకుని వినూత్న నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా పరుచూరి రాజేంద్ర బాబు మాట్లాడుతూ వేసవికాలం సందర్భంగా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని శీతల పానీయాలు, కూల్ డ్రింకులు, కోకో కోలాలు తాగడం వల్ల అనేక నష్టాలు జరుగుతున్నాయని అన్నారు. వీటిని ప్రచారం చేయవలసిన భాధ్యత ప్రభుత్వానికి లేదా?నిలువరించాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకి ఆదాయం తప్ప ప్రజల ఆరోగ్యాలు పట్టవా అంటూ ప్రశ్నించారు.మన ఆరోగ్యాలు మనమే కాపాడుకోవాలి అంటూ ప్రజల్ని మేల్కొలిపే కార్యక్రమంలో భాగంగా వినూత్న రీతిలో నిరసన కార్యక్రమము చేపట్టామని అన్నారు.ప్రభుత్వం మరియు సినీ ప్రముఖులు వారి ఆదాయం కోసం కోక్, ధాంసప్ లాంటి శీతల పానీయాలు ప్రచారం కాకుండా ప్రజా ఆరోగ్యాన్ని కాపాడే కొబ్బరి బొండాలు, పండ్ల రసాలు, వ్యవసాయ ఆధారిత ఉత్పత్తులను ప్రచారం చేయాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు కంచర్ల భార్గవ్, కార్యదర్శి లంకా గోవిందరాజులు, సిపిఐ నాయకులు తాడి పైడయ్య,ఏఐఎస్ఎఫ్ నాయకులు ఎం సాయికుమార్, షాదిక్, ఏఐవైఎఫ్ నాయకులు సింగంశెట్టి మోహన్ ప్రసాద్, ఐ.ఆంజనేయులు,శ్రీరం రవికుమార్, కంది ఆదినారాయణ, జి రవి, గంట మమత, నరేష్, షైనీ, స్వప్న, సరోజిని,నాగ పార్వతి, దమ్ము రమేష్, పాల్గొన్నారు.

## ఘనంగా కుందన్ సిల్వర్ జ్యువలరీ ప్రారంభం

**నంద్యాల ఏప్రిల్ 16సూర్య న్యూస్ :** స్థానిక పద్మావతి నగర్ లో న్యూక్లియస్ జూనియర్ కాలేజీ ఎదురుగా నూతనంగా నూనెపల్లె మాజీ కౌన్సిలర్ మంచాల విజయభాస్కర్ రెడ్డి





అల్లుడు గూడ అమర్నాథ రెడ్డి ఏర్పాటు చేసిన కుందన్ సిల్వర్ జ్యువలరీ షాప్ ను నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసి రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు .. అనంతరం వారు మాట్లాడుతూ సిల్వర్ జ్యువలరీలో తక్కువ ధర కి నాణ్యతతో కూడిన జ్యువలరీ ఇక్కడ లభిస్తుందని మంచి మంచి డిజైన్స్ కోసం కర్నూలు హైదరాబాద్ కు వెళ్లాల్సిన అవసరం లేదని అలాంటి డిజైన్స్ నంద్యాల లో కూడా కుందన్ సిల్వర్ జ్యువలరీలో లభించును అని ఈ అవకాశాన్ని నంద్యాల పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాంపల్లె రామిరెడ్డి, కేవిల్ దీపక్ రెడ్డి, మంచాల అవినాష్ రెడ్డి, అశోక్, చాంద్, రెబల్ తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ముగిసిన రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలు

**గుంతకల్లు ఏప్రిల్ 16 సూర్య న్యూస్ :** రాష్ట్ర స్థాయి పదవ ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ మెమోరియల్ సీనియర్స్ రగ్బీ పురుషులు మరియు మహిళలు పోటీలు అనంతపురం జిల్లా లో నీలం సంజీవరెడ్డి స్టేడియంలో జరిగిన రెండు రోజుల పాటు రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. చివరిరోజున ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతపురం డిర్ఓ మలోలా, పి.టి.సి.అడిషనల్ ఎస్పీ (రిటైర్డ్) మల్లికార్జున వర్మ,ఆర్. డి.ఒ కేశవనాయుడు మరియు రాష్ట్ర రగ్బీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రామాంజనేయులు మరియు అనంతపురం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస రెడ్డి హాజరయ్యారు.రాష్ట్రం లో వివిధ జిల్లాల నుంచి 30 జట్లు పాల్గొన్నాయి.ఉదయం నుంచి హోరాహోరీగా సాగిన మ్యాచ్ లో ప్రథమ స్థానంలో నెల్లూరు, రెండవ స్థానంలో కర్నూలు జట్లు నిలిచాయి.రియో ఒలింపిక్స్ లో ప్రవేశపెట్టిన రగ్బీ క్రీడ ప్రపంచ వ్యాప్తంగా విస్తరించింది అని చెప్పారు.అతిథులు మాట్లాడుతూ ఆటలో గెలుపు ఓటములు





సమానంగా స్వీకరించాలని క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని కలిగిస్తాయి.క్రీడలు వలన నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవచ్చు అని తెలిపారు.ప్రతీ ఒక్కరూ చిన్నప్పటి నుంచి లక్ష్యం ఏర్పరుచుకుని దాని కోసం నిరంతరం ప్రయత్నిస్తూ ఉండాలని తెలిపారు.అనంతపురం లో సీనియర్ రగ్బీ పోటీలు నిర్వహించాము.ఈ పోటీలో సీనియర్స్ మహిళా విభాగంలో తూర్పు గోదావరి జిల్లా మొదటి స్థానంలో నిలిచింది, రెండవ స్థానంలో ఉమ్మడి అనంతపురం జిల్లా నిలిచింది.పురుషులు విభాగంలో నెల్లూరు ప్రథమ స్థానంలో నిలిచింది,రెండవ స్థానంలో కర్నూలు జిల్లా,మూడవ స్థానంలో గుంటూరు జిల్లా నిలిచింది.అనంతరం అతిథులు చేతులు మీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు.ఇక్కడ ప్రతిభ చూపిన క్రీడాకారులకు జాతీయ స్థాయిలో పోటీలకు ఎంపిక చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో రగ్బీ అసోసియేషన్ సభ్యులు సుధా మోహన్ రెడ్డి,జానీ శంకర్, సంపత్ కుమార్, శంకర్ ,శ్రీనివాసులురెడ్డి, టి.జయన్న, రాజశేఖర్, కృష్ణ, నాగేంద్ర నాయక్, కవిత,నిర్మల, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

### ఇంటింటికి మంచి నీటి

# కొళాయిలు వేయాలి

: ఐద్వా డిమాండ్

**కాకినాడ /కరప బ్యూరో ఏప్రిల్ 16న్యూస్ న్యూస్** అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో ఇంటింటికి మంచినీటి కొళాయిలు వేయాలని కరప పంచాయితీ ఆఫీస్



నందు సర్పంచ్ ఆశాజ్యోతికి కరప పంచాయితీ పాత మార్కెట్ శివాలయం వీధి మహిళలు ఐద్వా ఆధ్వర్యంలో వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి సిహెచ్ రమణి మాట్లాడుతూ ఇప్పటికీ మహిళలు దూరం నుండి తాగునీరు బిందెలతో తెచ్చుకుంటున్నారని బాధని వ్యక్తం చేశారు రాష్ట్ర ప్రభుత్వం జల జీవన పథకం ద్వారా ఇంటింటికి కుళాయిలు వేయడంలో వెనక పడిందని వేసవకాలంలో కూడా నీరు అం దించడంలో విఫలం అయ్యిందని విమర్శించారు. శాశ్వత పరిష్కారం చేయాలని అలాగే తాత్కాలికంగా తాగడానికి నీరు అందించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రతిరోజు చెత్త తొలగించడం డ్రైనేజీ క్లీనింగ్ చేయించడం వంటివి కొంత లోపం ఉందని తెలిపారు.భర్త చనిపోయిన ఒంటరి మహిళకి సంవత్సరం కావస్తున్న నేటికీ పెన్షన్ అందించలేదని అన్నారు.సమస్యలన్నీ పరిష్కారం చేయాలని కోరారు. సర్పంచ్ ఆశాజ్యోతి మాట్లాడుతూ వెంటనే ఎంక్వయిరీ కి వెళ్లి సమస్య తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు జి. భూలక్ష్మి సిహెచ్. వెంకటలక్ష్మి మేడిశెట్టి.దుర్గా ఎం.మణి దేవి సత్యవేణి ఎం. దుర్గ తదితరులు పాల్గొన్నారు.

### నేడు పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొననున్న

## రాష్ట్ర బి.సి సంక్షేమ & జౌళి శాఖ మంత్రి సవితమ్మ





**పెనుకొండ ఏప్రిల్ 16 సూర్య న్యూస్** పెనుకొండ లో నేడు ఉదయం 10-30 గంటలకు వివేకానంద కాలేజీ లో టైలరింగ్ ట్రైనింగ్ సెంటర్ ను ప్రరంభిస్తారు.మధ్యాహ్నం 3-00 గంటలకు పెనుకొండ మండలం మోటువారిపల్లి రోడ్డు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 04-00 గంటలకు కురుబవాండ్ల పల్లి చెరువులో జలహారతీ కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 6-00 గంటల నుండి పెనుకొండ పార్టీ కార్యాలయం(మడకశిర రోడ్డు) నందు మండల నాయకులతో ముఖా ముఖి కార్యక్రమం ఉంటుంది.కావున మండలంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొని నీ అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతం చేయాలని మంత్రి కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేశారు.

### న్యాయవాది సత్య శ్రీనివాసరావును...

# సన్మానించిన వైసీపీ

**జగ్గయ్యపేట ఏప్రిల్16 సూర్య న్యూస్ :** స్థానిక వైసీపీ కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో న్యాయవాది పసుపులేటి సత్యశ్రీనివాసరావును వైసీపీ నియోజకవర్గ ఇంచార్జి తన్నీరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. పెనుగంచి ప్రోలు జాతర లో జరిగిన ఘర్షణలో అరెస్టయి 22 రోజులు పాటు మచిలీపట్నం సబ్ జైల్లో ఉండి బెయిల్ పై విడుదలైన సందర్భంగా వారి బెయిల్ కి సహకరించిన న్యాయవాది సత్య శ్రీనివాసరావు



ను పెనుగంచిప్రోలు బాధిత యువకులు మరియు పార్టీ నాయకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో వేల్పుల అజయ్ కుమార్, జొన్నలగడ్డ శ్రీహరి, శివరాంభొట్ల నాగ వెంకటేష్, చేని మహేష్, పసుపులేటి వరుణ్ కుమార్, ధారా గౌతమ్, సందిపము పవన్ కుమార్, దాసరి నాగబాబు, కాకాని సంజయ్, షేక్ మస్తాన్, పట్టణ ప్రధాన కార్యదర్శి పింగళి నరసింహారెడ్డి, పట్టణ యూత్ ప్రధాన కార్యదర్శి గొట్టిపాళ్ళ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# చౌడేపల్లిలో ఘనంగా గంగజాతర

**చౌడేపల్లి ఏప్రిల్ 16 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని నడివీధి గంగమ్మ జాతర వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ఆచారం ప్రకారం ఆచార్యులు అమ్మవారిని ప్రతిష్ఠించి అనంతరం అమ్మవారికి ప్రత్యేక అలంకరణ నిర్వహించారు.అనంతరం గ్రామోత్సవంగా జంతు బలిదానాల మధ్య అమ్మవారిని వేకువజామున ప్రతిష్ఠిస్తారు. పెద్ద ఎత్తున మహిళలు బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు నడివీధి గంగమ్మ తల్లి ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.





### దేవస్థాన వైద్యశాలను పరిశీలించిన...

# కార్యనిర్వహణాధికారి యం.శ్రీనివాసరావు

**దేవస్థానం వైద్యశాలను మరింతగా అభివృద్ధి పరిచేందుకు ప్రణాళికలు సిద్ధం చేయండి...వైద్యశాలలో అవసరమైన మందులన్నింటిని సిద్ధంగా ఉంచుకోవాలి**

**అత్యవసర సమయంలో రోగులను ఇతర ప్రాంతాలకు తరించేందుకు నిరంతరం అంబులెన్సులు అందుబాటులో ఉండాలి**

**వైద్యశాల రికార్డుల కంప్యూటీకరణకు సాఫ్ట్వేరు రూపొందించాలి:కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు**

**శ్రీశైలం(దేవస్థానం) ఏప్రిల్ 16 సూర్య న్యూస్ :** దేవస్థానం వైద్యశాలను మరింతగా అభివృద్ధి పరిచి, ఇంకా మెరుగైన వైద్యసేవలు అందించేందుకు చేపట్టాల్సిన చర్యల గురించి తగు నివేదికలు సమర్పించాలని దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు దేవస్థానం వైద్యవిభాగాన్ని ఆదేశించారు. పరిపాలనాంశాలలో భాగంగా బుధవారం కార్యనిర్వహణాధికారి దేవస్థాన వైద్యశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్యవిభాగపు సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సమీక్షలో రోజువారీగా వచ్చే ఓ.పి పేషెంట్లు, దేవస్థాన చేపట్టుతున్న వైద్యపరీక్షలు, అందుబాటులో ఉన్న వైద్యపరికరాలు, రోజువారిగా వైద్యశాలలో అందజేయబడుతున్న ఔషధాలు, దేవస్థానం వైద్యశాలలో అందించబడుతున్న అత్యవసర వైద్యసేవలను మొదలైన వాటిని సమీక్షించారు. ఈసందర్భంగా కార్యనిర్వహణాధికారి వారు మాట్లాడుతూ రోజుకు సగటున 250 నుంచి 280 మంది దేవస్థానం వైద్యశాలలో వైద్యసేవలను పొందడం జరుగుతోందని, రోగుల సంఖ్యకు అనుగుణంగా దేవస్థానం వైద్యశాలలో ఆయా ఔషధాలను అందుబాటులో ఉంచాలని వైద్యశాల సిబ్బందిని ఆదేశించారు. ముఖ్యంగా గుండె జబ్బులు, పాము, తేలుకాటు మొదలైనవాటికి సంబంధించి మందులు అందుబాటులో ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు వైద్యశాలకు అవసరమైన ఆయా ఔషధాల జాబితాను సంబంధిత అధికారులకు అందజేయాలని వైద్యులకు సూచించారు. వైద్యుల సూచనల మేరకు అవసరమైన ఔషధాలన్నింటిని అవసరం మేరకు కొనుగోలు చేయాలని ఆదేశించారు. ఔషధాలను సమకూర్చుకునేందుకు దాతల సహకారాన్ని కూడా పొందవచ్చునన్నారు. ఏ సమయములోనైనా అత్యవసర వైద్యం అందించేందుకు సిద్ధంగా ఉండాలని వైద్యులకు, సిబ్బందికి సూచించారు. వైద్యశాల సిబ్బంది





అందరు కూడా పరస్పరం సమన్వయంతో విధులు నిర్వహిస్తూ రోగులకు ఎప్పటికప్పుడు మెరుగైన సేవలు అందిస్తుండాలన్నారు. ఇంకా వారు మాట్లాడుతూ ఆరోగ్యపరంగా ప్రాణప్రాయస్థితిలో ఉన్నవారిని ఎటువంటి ఆలస్యం లేకుండా తక్షణ వైద్యాన్ని అందించేందుకు సిబ్బంది నిరంతరం సిద్ధంగా ఉండాలన్నారు. అవసరమైన వారిని మెరుగైన వైద్యం కోసం ఇతర ప్రాంతాలకు పంపేందుకు అంబులెన్సులను కూడా అందుబాటులో ఉండాలన్నారు. అంబులెన్సులకు ఏమైనా మరమ్మతులు వచ్చినప్పుడు వెంటనే మరమ్మతులు చేయించాలని దేవస్థానం రవాణా విభాగాన్ని ఆదేశించారు. వైద్యశాలలో తగినన్ని ఆక్సిజన్ సిలిండర్లు కూడా అందుబాటులో ఉంచాలన్నారు. దేవస్థానం వైద్యశాలలో చేపబడుతున్న రక్తపరీక్షలను మరింతగా అందుబాటులోకి తీసుకురావాలని ల్యాబ్ టెక్నిషియన్ను ఆదేశించారు.వైద్యశాలలో అందుబాటులో ఉన్న అల్ట్రాసౌండ్ స్కానింగ్ పరికరానికి వెంటనే మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలన్నారు.దేవస్థానం వైద్యశాల పారిశుద్ధ్యం పట్ల కూడా ప్రత్యేకశ్రద్ధ కనబర్చాలన్నారు. వైద్యశాలలోని దుప్పట్లు, బెడ్ షీట్లను ఎప్పటికప్పుడు మారుస్తుండాలన్నారు. వైద్యశాలలో ఎలక్ట్రికల్ వైరింగునకు వెంటనే తగు మరమ్మతులు చేయాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. అవసరమైతే వైరింగును పూర్తిగా మార్చాలన్నారు.వైద్యశాల ముందుభాగంలో తగినంత మేరకు షెడ్డును ఏర్పాటు చేయాలన్నారు. షెడ్డు నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వైద్యశాల నిర్వహణకు తగు సాఫ్టువేరును రూపొందించాలని ఐ.టి విభాగాన్ని ఆదేశించారు. రోజువారి ఓ.పి. స్లిప్పులు, ఔషధాల స్టాకు నమోదు. స్టాకు వినియోగం, వైద్యశాల రికార్డు నిర్వహణ మొదలైనవన్నీ కూడా ఈ సాఫ్టువేరు ద్వారా జరగాలన్నారు.ఈ పరిశీలనలో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు ఎం. నరసింహారెడ్డి, ప్రజాసంబంధాల అధికారి టి. శ్రీనివాసరావు, పర్యవేక్షకులు జి.రవి, ఎం.శ్రీనివాసరావు, వైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న అపోలో వైద్యులు డా. పవన్, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# మేడా రామలక్షుమ్మ నేత్రదానం

**పులివెందుల ఏప్రిల్ 16 సూర్య న్యూస్:** పట్టణం లోని అంకాలమ్మ పేట కి చెందిన మేడా (రామలక్షుమ్మ 86 సంవత్సరాలు) మరణించడం తో ఆమె కుమారులు లక్ష్మీనారాయణ,



రాజేంద్ర ప్రసాద్, కుమార్తె లీలావతి, రాజేశ్వరి, రమాదేవి, కోడళ్ళు సుజాత, తులసి లు నేత్ర దానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు లకు సమాచారం ఇవ్వడం తో టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతురాలి నివాసం నందు పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ మనిషి మరణానంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు దానం చేసేందుకు ప్రతి కుటుంబం ముందుకు రావాలని,కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు మరణించిన కుటుంబ సభ్యులు నేత్రదానం పై అవగాహన కలిగి నేత్రదానం చేయడం ద్వారా అంధత్వం తో బాధ పడుతున్న ఇద్దరు అంధుల కు చూపు ఇచ్చే బృహత్కార్యం కోసం నేత్రదానం చేయదలచుకున్న వారు 7093204537 లేదా 9966500364 లకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.ఈ సందర్బంగా నేత్రదానానికి అంగీకరించిన కుటుంబ సభ్యులకు బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

# పెనుగంచిప్రోలులో ప్రజా దర్బార్

**జగ్గయ్యపేట ఏప్రిల్16 సూర్య న్యూస్ :** పెనుగంచిప్రోలు పాత సినిమా హాల్ సెంటర్ జమ్మిచెట్టు సెంటర్ రామాలయం వద్ద ఫంక్షన్ హాల్లో బుధవారం ప్రజాదర్బార్



కార్యక్రమం జరిగింది.టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శ్రీరామ్ రాజ గోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు.ఈ సందర్భంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ఏర్పాటైన ప్రజాదర్బార్ ముఖ్యమంత్రి ఆలోచన.దీని ద్వారా ప్రజల యొక్క సమస్యలు అర్జీ రూపంలో ఇవ్వడం వాటిని సంబంధిత విభాగాల అధికారులకు పంపడం జరుగుతుందని ప్రతి ఒక్కరి సమస్య కూడా త్వరితగతిన పూర్తయ్యే విధంగా చూస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ప్రజాదర్బార్లో మొత్తం112 సమస్యలు ప్రజలనుండి వచ్చాయన్నారు.ఇంతే కాకుండా ప్రతి గ్రామం నుండి కూడా వారి యొక్క గ్రామ అభివృద్ధి చేయాలని డ్రైన్లు, సిసి రోడ్లు, డొంక రోడ్లు, స్మశాన వాటికలు, కంప చెట్లు తొలగించడం,కరెంట్ సమస్యలు,యువత ప్లేగ్రౌండ్, పెనుగంచిప్రోలు గుడి దగ్గర రోడ్డు తుఫాన్ కాలనీలో సైడ్ డ్రైన్ లు,పోలీస్ స్టేషన్ దగ్గర టాయిలెట్లు ఇంకా ఇతర సమస్యలు ఉన్నవని వాటిని త్వరితగతిన పరిష్కారం చేస్తామని ఎమ్మెల్యే అన్నారు.

### హెూళగుందకు అదనపు ఓ.హెచ్.ఎస్.ఆర్ ట్యాంకును

# మంజూరు చేయండి

**ఆలూరు గ్రీవెన్స్ నందు వినతిని సమర్పించిన గాళి వీరభద్ర గౌడ్**

**హెూళగుంద ఏప్రిల్ 16 సూర్య న్యూస్:** మండల కేంద్రంలో గ్రామ ప్రజల కోసం అదనంగా ఓ హెచ్ఎస్ఆర్ ట్యాంకును మంజూరు చేసి ప్రజలు పడుతున్న నీటి ఎద్దడికి



నివారణను చేపట్టాలని తెదేపా రాష్ట్ర తెదేపా మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి గాలి వీరభద్ర గౌడ్ బుధవారం ఆలూరు లోని గ్రీవెన్స్ నందు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన ఆలూరు తెదేపా ఇన్చార్జి బి వీరభద్ర గౌడ్ తో కలిసి మండల కేంద్రంలో ప్రజల జనాభా రోజురోజుకు పెరిగిపోతోందని దీంతో గ్రామ ప్రజలకు ప్రస్తుతం ఉన్న నీటి వనరుల సరిపోవటం లేదని దీంతో ప్రజలు ఏటా వేసవి నందు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని గ్రామంలో మరొక ఓ హెచ్ ఎస్ ఆర్ ట్యాంకు కోసం నిధులను విడుదల చేయాలని ఆయన కోరారు. అలాగే గ్రామంలో అభివృద్ధిలో భాగంగా పలు కాలనీలకు సిసి రోడ్లు డ్రైనేజీలు నిర్మించాలని అన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం మరియు ఆలూరు తెదేపా ఇన్చార్జి వీరభద్ర గౌడ్ ఆధ్వర్యంలో గ్రామాల్లో ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని,ఆలూరు ను సస్యశ్యామలం చేసే దిశగా అడుగులు వేస్తున్న ఇన్చార్జి వీరభద్ర గౌడ్ ను ఆయన అభినందించారు. అంతేకాకుండా కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇలాంటి గ్రీవెన్స్ ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరి సమస్యను తెలుసుకోవడం వాటిని పరిష్కరించే దిశగా వెంటనే చర్యలు చేపట్టటంలో ఇన్చార్జి వీరభద్ర గౌడ్ మరియు ఆయన కుమారుడు యువ నాయకుడు గిరి మల్లేష్ గౌడ్ ఎంతో శ్రద్ధ చూపటం అభివృద్ధిపై వారికి ఉన్న ఆకాంక్ష ఇట్టే తెలుస్తోందని అన్నారు. కాబట్టి హెూలగుంద మేజర్ గ్రామపంచాయతీ నందు ఒకటే ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకు ఉండటం వల్ల ప్రజలకు నీటి వసతి అంతంత మాత్రంగానే ఉందని వెంటనే తమ సమస్యపై స్పందించాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు కొరివి సాయిబేష్, తదితరులు పాల్గొన్నారు.

# దళితులంటే మీకెందుకు అంత చిన్న చూపు

**బిపిఎస్ అధ్యక్షులు సాకె ఓబులేసు**

**పామిడి ఏప్రిల్ 16 సూర్య న్యూస్ :** పట్టణంలో పంచాయతీ గ్రేడ్ వన్ ఈవో గా గోపాల్ మధ్యతరగతి కుటుంబాలకు అందరికీ పని చేస్తూ పోతుంటే కొంతమంది గిట్టని వారు




లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని భారతీయ భీమ్సేన రాష్ట్ర అధ్యక్షుడు సాకె ఓబ్లేస్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు అనంతరం రామాంజనేయులు సాకే ఓబులేసు మాట్లాడుతూ మంచిగా పని చేసుకుంటూ అందరికీ న్యాయం చేసే దిశగా పామిడి పట్టణాన్ని అభివృద్ధికి బాటలు వేస్తున్న పామిడి పట్టణానికి చెందిన కొంతమంది వ్యక్తులు ఆరోపణలు చేస్తూ నువ్వు చెప్పిందే మేము చెప్తే పని చేయాలి లేకపోతే మిమ్మల్ని ఎందుకంటే ఎమ్మెల్యే మా సామాజిక వర్గానికి చెందినవారు చెప్పడం గమనార్హం పంచాయతీ గ్రేడ్ వన్ ఈవో గోపాల్ చేసిన అవినీతిని బయట పెడితే అందరికీ మంచిది కానీ అలా కాకుండా లేనిపోని ఆరోపణలు చేస్తే రాబోయే రోజుల్లో తగిన మూలం చెల్లించుకుంటారని బిపిఎస్ రాష్ట్ర నాయకులు హెచ్చరించారు.


# ఎమ్మిగనూరులో వైసీపీకి షాక్

### తెలుగుదేశం పార్టీలోకి జోరుగా చేరికలు...వైసీపీని వీడుతున్న నేతలు..మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ టిడిపిలో చేరిక

### అభివృద్ధిని చూసి టీడీపిలో చేరికలు..ఎమ్మెల్యే సమక్షంలో టీడీపిలో చేరిన 2 వేల మంది

**ఎమ్మిగనూరు టౌన్ ఏప్రిల్ 16 సూర్య న్యూస్** కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధిని చూసి టీడీపీలోకి వైసీపీ నాయకులు చేరుతున్నారని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే స్వగృహంలో వైసీపీ పార్టీకు చెందిన మల్లెల గ్రూప్స్ అధినేత మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు, మునిసిపల్ కో ఆప్షన్ మెంబర్ గట్టు హసీనా, గట్టు ఖాజా, తెలుగు రాముడు, సురేష్ చౌదరి మోనే శ్రీరాములు, మాల రాజేష్, మాజీ కౌన్సిలర్ లచ్చన్న, రవి, నరేష్ కదిరికోట అనిల్ కుమార్, మర మోహన్ వీరితోపాటు వారి అనుచరులు దాదాపు 2000 మంది టీడీపీ తీర్థం తీసుకున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి వారిని పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి చేస్తున్న నియోజకవర్గం అభివృద్ధిని చూసి పార్టీలోని చేరుతున్నామని, నమ్ముకున్న వారిని న్యాయం జరగాలంటే ఒక్క బీవీ కుటుంబంతోనే సాధ్యం అవుతుందని నమ్మకం ఉందన్నారు.





వారు చేస్తున్న మంచి పనులకు తాము తోడుగా నిలిచేందుకు పార్టీలోకి చేరామన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి మద్దతుగా గెలిచేందుకు పార్టీలకు వచ్చిన వారికి ఆయన అభినందనలు తెలిపారు. ఎమ్మిగనూరు అభివృద్ధిని తన తండ్రి బీవీ మోహన్ రెడ్డి చేసిన దానికంటే మరింత అభివృద్ధి చేసి తీరుతానని స్పష్టం చేశారు. వాటిలో చేరిన వారు పార్టీ బలోపేతానికి కృషిచేసి ప్రతి ఒక్కరు కలిసి మెలిసి పోవాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారికి వారు భారీ గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పార్టీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

### నూతన శాసనమండలి సభ్యులు బీద రవిచంద్రకు

# శుభాకాంక్షలు తెలిపిన ఆళ్ళ

**విజయవాడ ఏప్రిల్ 16 సూర్య న్యూస్** ఇటీవల జరిగిన శాసనసభ్యుల కోటా నుంచి శాసనమండలికి జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రయాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికవటం జరిగింది.బుధవారం ఉదయం ఆంధ్రప్రదేశ్



శాసనమండలిలో నూతన శాసనమండలి సభ్యులుగా బీద రవిచంద్రయాదవ్ మండలి ఛైర్మన్ మోషేన్రాజు ఛాంబర్ లో ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం బుధవారం మధ్యాహ్నం విజయవాడలోని క్యాంపు కార్యాలయానికి విచ్చేసిన శాసనమండలి సభ్యులు బీద రవిచంద్రయాదవ్ ను సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర టి.డి.పి. నీరు – చెట్టు పెండింగ్ బిల్లుల ఫిర్యాదుల విభాగం కన్వీనర్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, సభ్యులు కవులూరి రాజాచంద్రమౌళి, చెన్నుపాటి శ్రీధర్, రాష్ట్ర టి.డి.పి. ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. ఫిర్యాదుల విభాగం సభ్యురాలు మొవ్వా సుభాషిణి తదితరులు కలిసి దుశ్శాలువతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఈరోజు సాయంత్రం ఇదే విషయమై విజయవాడనుండి ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వంలో 2014 నుంచి 2019 వరకు నీటి సంఘాల ప్రతినిధులు, రైతులు నీరు–చెట్టు పథకంలో అన్ని రకాల అనుమతులు తీసుకుని రు.2,036 కోట్లతో 32,040 పనులు చేయటం జరిగిందని, వీటిని 2019లో అధికారంలోకి వచ్చిన వై.సి.పి. ప్రభుత్వం పెండింగ్ పెట్టగా ఆనాడు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుగారి ఆదేశాల మేరకు బీద రవిచంద్రయాదవ్ ఆధ్వర్యంలో వై.సి.పి. ప్రభుత్వంపై పనులు చేసిన రైతులతో పెండింగ్ బిల్లులు చెల్లించమని హైకోర్టులో 9,714 రిట్ పిటిషన్లు, 6,625 కోర్టు ధిక్కార పిటిషన్లు వేసి ఎన్.డి.ఎ. ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి రు. 964 కోట్లు రైతుల ఖాతాల్లో జమచేసేటట్టు చేయటం జరిగిందని, ఎన్. డి.ఎ. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రు.626 కోట్లు రైతుల ఖాతాల్లో జమచేసి మొత్తం రు.1,590 కోట్లు రైతుల ఖాతాల్లో వేయటానికి బీద రవిచంద్ర కృషి మరువలేనిదన్నారు. భవిష్యత్తులో మిగిలిన పెండింగ్ బిల్లులు కూడా రైతులకు చెల్లించటానికి తమవంతు కృషి చేస్తామని తెలిపారు.

### ఆలూరు మాజీ ఎమ్మెల్యే జి లోకనాథ్

# గుండెపోటుతో మృతి



**ఆలూరు (రూరల్) ఏప్రిల్ 16 సూర్య న్యూస్:** ఆలూరు నియోజకవర్గ కేంద్రంలోని అందరికీ సుపరిచితుడుగా అందరితో కలుపుగోలుగా ఉంటూ సామాన్య జీవనాన్ని గడుపుతున్న ఆలూరు మాజీ ఎమ్మెల్యే జి.లోకనాథ్ (75) హైదరాబాదులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. లోక్నాథ్ స్వగ్రామం ఆలూరు మండలంలోని మొలగవల్లి గ్రామం, ఆయన 1989 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి టిడిపి అభ్యర్థి రంగన్న పై గెలుపొందారు. ఎమ్మెల్యేగా గెలిచినా కూడా అప్పట్లో సాదాసీదాగా ఉంటూ అందరితో కలిసిమెలిసి ఉండే వారిని అలాంటి వ్యక్తిని నేడు కోల్పోవడం చాలా బాధాకరమైన విషయమని నియోజకవర్గంలోని ప్రముఖులు ఆయన మృతిపై ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

### మెరుగైన వైద్యం కోసం

# ఎల్.ఓ.సి పత్రం అందజేత

**కూటమి నేతలతో కలిసి అందించిన కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్**

**విజయవాడ ఏప్రిల్ 16 సూర్య న్యూస్** రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆంధ్రా ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న బాధితుడు పిచ్చుక లింగారావుకు ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో



భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో బుధవారం ఎల్.ఓ.సిపత్రాన్ని అందజేశారు.హెచ్ బీ కాలనీ కు చెందిన పిచ్చుక లింగారావు(78) ఇటీవల రోడ్డుప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్నాడు.మెరుగైన చికిత్స కోసం ఎన్డీఏ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోగా రూ 2, లక్షల 39 వేల ఎల్ ఓ సి పత్రాన్ని కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కూటమి నేతలతో కలిసి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.త్వరితగతిన ఎల్.ఓ.సి మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరి కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమినేతలు పచ్చవ మల్లిఖార్జున, దొడ్ల రాజా, దేవిన హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### వెనకబడిన గిరిజనుల అభివృద్ధికి

# తోడ్పాటు అందించండి

**గిరిజన శాఖ మంత్రిని కోరిన రాష్ట్ర టిడిపి ఎస్టి సెల్ అధ్యక్షులు ఎం.దారు నాయక్**

**మాచర్ల ఏప్రిల్ 16 సూర్య న్యూస్ :** పల్నాడు ప్రాంతంలో గిరిజనుల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణిని రాష్ట్ర టిడిపి ఎస్టి సెల్ అధ్యక్షులు



ఎం.దారు నాయక్ కోరారు. బుధవారం అమరావతి లోని సచివాలయంలో మంత్రిని కలిసి పలు సమస్యలను దారునాయక్ వివరించారు. వేసవి కాలం దృష్ట్యా పల్నాడులోని గిరిజన తండాల్లో తాగునీటి సమస్యలపై చర్యలు చేపట్టాలని కోరారు. 30 సంవత్సరాలుగా అటవీ భూముల్లో పంటలు సాగుచేసుకుంటున్న గిరిజనులకు పట్టాలను మంజూరు చేయాలని కోరారు. గిరిజన ప్రాంతాల్లో ఉండే నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని విన్నవించారు. నరసరావుపేట ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు చొరవతో పల్నాడు ప్రాంతంలో కారంపూడి, వినుకొండ, నరసరావుపేట ప్రాంతాల్లో 17 కోట్ల రూపాయలతో నిర్మించిన ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలల ప్రారంభోత్సవానికి విచ్చేయాలని మంత్రిని కోరారు. ఈ సమావేశం మాచర్ల రూరల్ ప్రాంతాలకు చెందిన ఎస్టీ సెల్ నాయకులు, గిరిజన నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రోత్సహించాలి


**మండల క్లస్టర్ చైర్మన్ & దుర్గి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరమ్మ**

**దుర్గి ఏప్రిల్ 16 సూర్య న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించేందుకు తల్లిదండ్రులు, విద్యావంతులు ప్రోత్సహించాలని దుర్గి క్లస్టర్ చైర్మన్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరమ్మ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 2025–26 సంవత్సరమునకు పాఠశాల విద్యార్థుల నమోదు కార్యక్రమంలో భాగంగా బుధవారం నాడు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బందితో మండల పరిధిలోని ఎలిమెంటరీ పాఠశాలలు, అదేవిధంగా బీసీ, ఎస్సీ కాలనీలలో ఉన్న పాఠశాలలో, ఉర్దూ ప్రభుత్వ పాఠశాల మరియు వివిధ ప్రైవేటు పాఠశాలలు చదువుకున్నటువంటి విద్యార్థులను ఆరవ తరగతి మరియు ఎనిమిదో తరగతిలో విద్యను అభ్యసించేందుకు విద్యార్థులను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేర్పించాలని సూచించారు. జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాలలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో వివిధ పథకాలతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మూడు జతల ఉచిత దుస్తులు, మధ్యాహ్న భోజన పథకం, వృత్తి నైపుణ్య శిక్షణతో పాటు, ఆటపాటలో శిక్షణ ఇచ్చుటకు ప్రభుత్వం నియమించిందన్నారు. అలానే పాఠశాలలో మానవతా విలువలు నేర్పించుటకు ప్రత్యేకమైన స్కౌట్ మరియు గైడ్స్ టీమ్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. అందుకే తల్లిదండ్రులు, విద్యావంతులు నాణ్యమైన విద్య కొరకు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ శీలం గాలయ్య, పాఠశాల ఉపాధ్యాయులు శివానంద కుమార్, అనంతరామయ్య, రమేష్, రవీంద్ర, కరీం, భారతి, సుజాత, విజయ రాణి, లక్ష్మీ కుమారి, కీర్తి క్లస్టర్ ఆర్పీలు కిషోర్, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారమే
# కూటమి ప్రభుత్వ ధ్యేయం

- ఆలూరు టిడిపి ఇంచార్జ్ వీరభద్ర గౌడ్



**ఆలూరు (రూరల్) ఏప్రిల్ 16 సూర్య న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారమే టిడిపి కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఆలూరు టిడిపి ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ అన్నారు. బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి విన్నతులు స్వీకరించారు. విరధులు పరిశీలించి పరిష్కారం కోసం ఆయా శాఖలకు పంపుతామని ఆయన తెలిపారు. ముఖ్యంగా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.. గ్రామాల్లో త్రాగు నీటి సమస్య తలెత్తకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలూరు బ్రాంచ్ కెనాల్ డి సి అధ్యక్షులు కిష్టప్ప, మండల కన్వీనర్ అశోక్, టిడిపి నాయకులు గిరి మల్లేష్ గౌడ్, అట్టేకల్ బాబు, నరసప్ప, సురేంద్ర, ఉచ్చిరప్ప యాదవ్, గుండన్న, కొమ్ము రామాంజినేయులు, మసాలా జగన్, రాము యాదవ్, ముద్దు రంగ, బోయ వీరేష్, రమేష్, పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు మహిళ మృతి

**చిప్పగిరి ఏప్రిల్ 16సూర్య న్యూస్ :** మండల పరిధిలోని ఏరూరు గ్రామంలో బుధవారం సాయంత్రం వేళలో ఉరుములు మెరుపులు తో వర్షం వస్తున్నప్పుడు దినసర కూలి గా



మిరపకాయలు తెంపడానికి వెళ్లిన రజియాబి 45 సం, ఇంటికి వస్తున్న సమయంలో సచివాలయం సమీపంలో పిడుగు పడి అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామానికి చెందిన రైతులు తెలిపారు. మృతురాలికి భర్త హసేన్, నలుగురు కూతుర్లు ఒక కుమారుడు ఉన్నారు. ఒక ఎకరా పొలం కూడా లేదు. ప్రతిరోజు కూలికి వెళితే తప్ప జీవనం సాగదని గ్రామస్తులు తెలిపారు. వార్త తెలియగానే తాసిల్దార్ ఇజాజ్ అహ్మద్, స్థానిక విఆర్ఓ పరిశీలించారు. ప్రభుత్వం, ఉన్నతాధికారులు రజియాబి కుటుంబమును ఆదుకోవాలని సర్పంచ్ వెంకటలక్ష్మి, సాగునీటి సంఘం అధ్యక్షులు, ధనంజయ, సేనాపతి గ్రామ పెద్దలు కోరారు.

# అపరిచిత వ్యక్తులకు దూరంగా ఉండండి

**ముఖ్యంగా అమ్మాయిలు జాగ్రత్త**

**సోషల్ మీడియా యాప్ లతో జాగ్రత్త -ఎస్సై అశోక్ (ఆలమూరు)**

**కర్నూలు కి చెందిన పైడిపోగు హరీష్ అరెస్టు**

**ఆత్రేయపురం/ఆలమూరు ఏప్రిల్ 16సూర్య న్యూస్:** సోషల్ మీడియా యాప్ లతో పరిచయం అవుతున్న అపరిచిత వ్యక్తుల పట్ల దూరంగా ఉండాలని తగు జాగ్రత్తలు



పాటించాలని రావులపాలెం రూరల్ సిఐ విద్యాసాగర్, ఆలమూరు ఎస్సై అశోక్ సూచించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చెముడులంక గ్రామానికి చెందిన ఒక అమ్మాయి కు సుమారు సంవత్సరాల క్రితం స్నాప్ చాట్ ద్వారా కర్నూలు కి చెందిన పైడిపోగు హరీష్ అనే వ్యక్తి పరిచయమైనట్లు ఇరువురు ఫోన్ మాట్లాడుకున్నట్లు, అదేవిధంగా అప్పుడప్పుడూ వివస్త్రగా వీడియో కాల్స్ కూడా మాట్లాడుకున్నట్లు, ఆ విధముగా వీడియో కాల్ మాట్లాడుకొనే సమయములో తనకి తెలియకుండా స్క్రీన్ షాట్స్ తీసినట్లు, కొంతకాలం అలా మాట్లాడుకున్న తర్వాత సదరు హరీష్ తనకు డబ్బులు కావాలని అమ్మాయిని డిమాండ్ చేశాడన్నారు. తన వద్ద లేవని చెప్పడంతో, సదరు హరీష్, ఆమెకు తెలియకుండా స్క్రీన్ షాట్స్ తీసిన ఫోటోలను తీసి ఆవిడ మోసం చేస్తూ ఆమె పేరు మీద మూడు కొత్త ఇన్స్టాగ్రామ్, అకౌంట్ లను ఓపెన్ చేసి వాటిలో సదరు బ్యాడ్ ఫోటోస్ లను మార్ఫింగ్ చేసి పోస్టులు పెట్టేవాడని, వచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేయగా, రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్ విద్యాసాగర్ కేసు దర్యాప్తు చేసి ఈ కేసులో ముద్దాయి అయినా కర్నూలు కి చెందిన పైడిపోగు హరీష్ ను అరెస్టు చేసి ఆలమూరు కోర్టుకు హాజరు పరచగా సదరు వ్యక్తికి 14 రోజుల రిమాండ్ విధించారు అని పోలీసులు తెలిపారు . ప్రజలు అందరూ కూడా సోషల్ మీడియా ఎపిపి ల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, గుర్తు తెలియని వ్యక్తులతో సోషల్ మీడియా ఎపిపి ల ద్వారా పరిచయాలు పెంచుకోవడం తమ వ్యక్తిగత సమాచారాలు పంచుకోవడం చేయకూడదని, అపరిచిత వ్యక్తులపట్ల అప్రమత్తముగా ఉండాలని రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్ విద్యాసాగర్ ,ఆలమూరు ఎస్సై అశోక్సూచించారు. ఎవరైనా సోషల్ మీడియా లో అసభ్యకర పోస్టులు పెడితే వారి పట్ల చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## కందుకూరి ని ఆదర్శంగా తీసుకొని...
## సమాజ హితం కోసం జీవించాలని వీసీ ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ

**తూర్పుగోదావరి /రాజానగరం ఏప్రిల్ 16సూర్య న్యూస్:** నవయుగ వైతాళికుడు కందుకూరి వీరేశలింగం పంతులు నడయాడిన నేలపై ఉన్నత విద్యను అభ్యసిస్తున్న



విద్యార్థులు అందరూ ఎంతో ధన్యులు అని, కందుకూరి ని ఆదర్శంగా తీసుకొని సమాజ హితం కోసం జీవించాలని వీసీ ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ అన్నారు. బుధవారం విశ్వవిద్యాలయంలోని తెలుగు శాఖ ఆధ్వర్యంలో కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి విసి ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ హాజరై ఆయన చిత్రపటానికి పువ్వులు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నవయుగ వైతాళికుడు కందుకూరి వీరేశలింగం పంతులు ఎన్నో ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొని సమాజ సంస్కరణకు కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. స్త్రీ విద్య, వితంతువులకు వివాహాలు వంటివి ఆనాటి కాలంలో నిర్వహించడం ఎంతో గొప్ప సాహస కార్యాలు అని గుర్తు చేశారు. అటువంటి మహనీయుని ఆదర్శంగా తీసుకుని నేటి తరం యువత సమాజ హితమైన కార్యక్రమాలు నిర్వహించడంలో ముందుకు రావాలన్నారు. తెలుగు శాఖలో కందుకూరి వీరేశలింగం, ఆదికవి నన్నయాలను ఆప్షనల్ సబ్జెక్టులు గా చదువుతున్న విద్యార్థులు వారి ఔన్నత్యాన్ని ఇతరులకు తెలియజేసేవారుగా ఎదగాలని సూచించారు. తెలుగు శాఖ ఆధ్వర్యంలో ఇటీవల గుజరాత్ రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేంద్ర బాయ్ పటేల్ చేతుల మీదుగా రత్నసింహాజీ మహిదా మెమోరియల్ అవార్డును అందుకున్న వీసీ ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ ని సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి సుధాకర్, ప్రిన్సిపాల్ ఆచార్య డి జ్యోతిర్మయి, తెలుగు శాఖ అధ్యాపకులు డా.తలారివాసు, డా.కె.వి.ఎన్.డి. వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# దర్యాప్తు సంస్థలను అడ్డు పెట్టుకొని బీజేపీ ప్రతి కార రాజకీయాలు

**- తప్పుడు కేసులతో సోనియా గాంధీ, రాహుల్ గాంధీని భయపెట్టలేరు... ఆలూరు కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ చిప్పగిరి లక్ష్మీనారాయణ**

**ఆలూరు (రూరల్) ఏప్రిల్ 16 సూర్య న్యూస్:** నేషనల్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లను ఛార్జి షీట్లో చేర్చడం ముమ్మాటికీ బీజేపీ ప్రతీకార చర్యనని కాంగ్రెస్ పార్టీ ఆలూరు నియోజవర్గ ఇంఛార్జ్ చిప్పగిరి లక్ష్మీనారాయణ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. బుధవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆయన విలేఖర్ల తో మాట్లాడుతూ రాహుల్ గాంధీ ,సోనియా గాంధీ ప్రధానమంత్రి పదవినే త్యాగం చేసిన గోప్ప త్యాగమూర్తులన్నాయి. పార్లమెంట్ లో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ భారతదేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పై ప్రధాని నరేంద్ర మోడీని నిలదిస్తున్న సందర్భంలో




మోడీకి నిద్రపట్టడం లేదని అందుకే ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రధాని మోడీ నల్లధనం తెచ్చి భారతదేశాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తామని ,నల్ల ధనం దాచుకున్న అవినీతి పరులను జైలుకు పంపుతామని ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఏమాయ్యాయన్నారు. ఇలాంటి చర్యల వల్ల రాహుల్ గాంధీ సోనియా గాంధీ ను భయపెట్టలేరన్నారు. సమావేశం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుంబలబీడు లక్ష్మన్న, చిప్పగిరి మండల అధ్యక్షులు దేగులపాడు మంజునాథ్, ఉపాధ్యక్షులు కరెంటు గోవిందు, ఎస్సీ సెల్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు రామాంజనేయులు, ఓబీసీ సెల్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మీసాల గోవిందు, హాలహర్వి మండల ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, మరియు ఈరన్న, వీరాంజనేయులు పాల్గొన్నారు.

## డిఐజి ను కలసిన
# వైకుంఠం శివప్రసాద్,జ్యోతి దంపతులు



**ఆలూరు (రూరల్) ఏప్రిల్ 16 సూర్య న్యూస్:** కర్నూలు రేంజ్ డి ఐ జి కోయ ప్రవీణ్ ను బుధవారం టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్,మహిళా నాయకురాలు జ్యోతి లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆలూరు నియోజవర్గంలో శాంతి భద్రతలను అదుపులో ఉంచినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అగ్రహారం కొండల్లో అక్రమ త్రవ్వకాలకు
# అడుకట్ట వేయాలి



**ఆలూరు (రూరల్) ఏప్రిల్ 16 సూర్య న్యూస్:** ఆలూరు మండలం అగ్రహారం కొండల్లో అనుమతులు లేకుండా చేస్తున్న అక్రమ త్రవ్వకాలకు అడ్డుకట్ట వేయాలని హత్తిబెలగల్ గ్రామస్థులు కమలాకర్ నాయుడు,శేఖర్,లక్ష్మన్న, మల్లికార్జున, ఉచిరప్ప, ఈరన్న తహశీల్దార్ గోవింద్ సింగ్ ను కలసి ఫిర్యాదు చేశారు. కొండలో చేపడుతున్న త్రవ్వకాల వల్ల పంట పొలాలు దెబ్బ తినడమే కాకుండా పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందన్నారు. వెంటనే అధికార్లు చర్యలు చేపట్టాలని వారు కోరారు.

# వక్ఫ్ బిల్లును వ్యతిరేకించిన వైఎస్ఆర్సిపి పార్టీ

**కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బిల్లును సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో పిటిషన్ వేసిన వైసీపీపార్టీ**



**హొళగుంద ఏప్రిల్ 16 సూర్య న్యూస్:** వక్ఫ్ బిల్లును వ్యతిరేకంగా నిలిచిన వైఎస్ఆర్సిపి పార్టీ నిల్చుందని హొళగుంద వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ షఫీవుల అన్నారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం మాట్లాడుతూ ముస్లింల పక్షపాతి వైయస్ జగన్మోహన్ రెడ్డిని, కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు బిల్లులను వెనక్కి తీసుకోవాలని, ముస్లిం మత పెద్దలు పేర్కొన్నారు. కేంద్రంలోని మోఢీ ప్రభుత్వం ముస్లింల హక్కులను కాలరాస్తున్నారన్నారు. రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 14,15,16,24, 25 ద్వారా మత సంస్థల స్వేచ్ఛను భంగం కలిగించే విధంగా ఆస్తులను కాపాడుకొనే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొని వస్తున్న నల్ల చట్టాలు వలన ముస్లిం, క్రిష్టియన్, ఇతర మతస్తులను తీవ్ర ఇబ్బందికరంగా ఉందన్నారు. వక్ఫ్ చట్టంలోని కొన్ని అంశాలపై సుప్రీంకోర్టు స్టే,వక్ఫ్ చట్టంపై కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేశారన్నారు.

## డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకం ప్రారంభించిన
# ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్యే బత్తుల బలరాం, రూడా ఛైర్మన్ బొడ్డు








**తూర్పుగోదావరి /సీతానగరం ఏప్రిల్ 16 సూర్య న్యూస్ :** నియోజవర్గ బిజెపి అధ్యక్షులు నీరుకొండ వీరన్న చౌదరి ఆధ్వర్యంలో వెదుళ్ళపల్లి గ్రామంలో శ్రీ బొల్లి మున్నియ్య మెమోరియల్ ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 36 లక్షలతో నిర్మించిన కాంపౌండ్ వాల్, 45 లక్షలతో నిర్మించిన సత్య బోల్లిస్ సైన్స్ ల్యాబ్, ఫాకల్టీ సెంటర్ లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి వారితో కలిసి పాల్గొన్న రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అలాగే రూడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరితో కలిసి 6.50 లక్షలతో నూతనంగా నిర్మించనున్న డైనింగ్ హాల్ కు శంకుస్థాపన చేశారు. అనంతరం పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకం ప్రారంభించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, ఎండిఓ, ఎంఈఓ, వలవల రాజా , మట్ట వెంకటేశ్వరరావు , గెద్దాడ త్రిమూర్తులు, కడలి వెంకటేశ్వరరావు, రాజంపేట నాయుడు, తనకాల నాగేశ్వరరావు, లాయర్ లక్ష్మ రాపాక వెంకటలక్ష్మి , జనసేన సీనియర్ నాయకులు తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి చేత రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్న
# కలసపాడు కస్తూర్బా విద్యార్థినీ మైత్రి

**కడప బ్యూరో ఏప్రిల్ 16 సూర్య న్యూస్ :** జిల్లా లోని కలసపాడు మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్ సెకండియర్ చదువుతున్న వీరదాసరి మైత్రి రాష్ట్ర



విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా సిన్నింగ్ స్టార్ అవార్డు అందుకున్నారని ఆ కళాశాల ప్రిన్సిపాల్ రెడ్డి జ్యోతి తెలియజేశారు. వివరాల్లోకి వెళితే కలసపాడు మండలం పుల్లారెడ్డిపల్లె గ్రామానికి చెందిన వీరదాసరి జయ రాములు, ప్రమీలమ్మల కుమార్తె అయిన వీరదాసరి మైత్రి చిన్నతనం నుండి చదువుల పట్ల శ్రద్ధ చూపుతూ తండ్రి ట్రైలర్ వృత్తి చేస్తూ తల్లి రోజువారి దినసరి కూలీగా ఉంటున్న వారి కష్టార్జితంతోనే ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు కలసపాడు లోనీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో చదివి ఇంటర్మీడియట్ కలసపాడులోని కస్తూరిబా గాంధీ బాలికల జూనియర్ కాలేజీ నందు హెచ్ఈసి గ్రూపు నందు చదివి 897 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలోనే 52 మంది విద్యార్థుల్లో ఈమెకు అవార్డు రావడంపై కాలేజీ యాజమాన్యం, గ్రామ ప్రజలు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ విధంగా తమ కళాశాలకు మంచి పేరు తెచ్చిన వీరదాసరి మైత్రికి ప్రిన్సిపల్ రెడ్డి జ్యోతి శుభాకాంక్షలు తెలియజేస్తూ 1000 రూపాయలు నగదును బహుకరించారు.

## అవధూత కాశీనాయన దేవాలయ ప్రాంగణాన్ని వెంటనే....
# పునర్ నిర్మించాలి...పోతిరెడ్డి నాగార్జున రెడ్డి

**కడప బ్యూరో ఏప్రిల్ 16 సూర్య న్యూస్** శ్రీ అవధూత కాశినాయన దేవాలయ ప్రాంగణంలో కూల్చివేసిన వాటిని



పునర్ నిర్మించడం జరిగిందని చెప్పడం వాస్తవం కాదని మాజీ ప్రభుత్వ సలహాదారులు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి అన్నారు బుధవారం కాశినాయన దేవాలయ ప్రాంగనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీఅవధూత కాశినాయన గుడి ప్రాంగణంలో కూల్చివేసిన నిర్మాణాలను పునర్ నిర్మించలేదని కేవలం కల్యాణకట్ట షెడ్డు నిర్మాణం, మహిళల కు సంబంధించి న బాత్రూం గోడలను కట్టారని, బస్సు సౌకర్యం కల్పించారని, గోశాలకు సంబంధించి కానీ. భక్తులు ఉండే షెడ్లను వంట రూములను



మిగతా బిల్డింగులను పునర్మించ లేదని ఆయన అన్నారు. మంత్రి నారాలోకేష్ బాబు మీడియా %డ% ప్రెస్ ద్వారా ఫారెస్ట్ అధికారులు కూల్చివేసినందుకు బహిరంగ క్షమాపణలు చెప్పడం జరిగిందని తానే సొంత నిధులతో పునర్ నిర్మించడం చేస్తామని చెప్పారని కానీ ఇంతవరకు అలా జరగలేదని అన్నారు. గుడికి నాయకులు వస్తున్నారు చూస్తున్నారు పోతున్నారు కానీ కూల్చివేసినవన్నీ పునర్ నిర్మించలేదని ఆగిపోయిన గుడి నిర్మాణం ప్రారంభించడానికి పర్మిషన్ ఇంకా రాలేదని కానీ నాయకులు మాత్రం పర్మిషన్



వచ్చింది అని చెప్పడం చూస్తుంటే లక్షలాదిమంది శ్రీ అవధూత కాశినాయన భక్తుల మనోభావాలను దెబ్బతీసేవిధంగా ఉందని ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం నాయకులు త్వరతి గతిన పరిమిషన్ వచ్చే విధంగా ప్రయత్నం చేయాలని. గుడి నిర్మాణానికి సంబంధించిన సామాగ్రి ఉన్నా పర్మిషన్ లేనందునే పనులు ప్రారంభించలేదని, ఇక్కడి ఆలయ కమిటీ వారు తెలియజేస్తున్నారు అని అన్నారు.